TGTEL/25/A0827

# ప్రజా దివాస్

తెలుగు దినపత్రిక

prajadivvs57@gmail.com

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా...? అయితే రండి... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9000281049

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టల్‌లు కావలెను...

సంపుటి : 3 సంచిక : 252 | శనివారం 05-09-2026 | ఎడిటర్: ఎస్ ఎన్ మౌనిక | పేజీలు : 8 వెల 3 /-

## భారత్ ముందే హెచ్చరించింది.. మేం వింటేగా!



- చైనాపై భారత్ ముందే హెచ్చరించింది
- మోదీ మాట వినలేదు: బెల్జియం ప్రధాని
- చైనా చౌక వస్తువులతో యూరప్‌కు నష్టం
- ఐరోపా పరిశ్రమలు బలహీనపడ్డాయి
- విదేశీ సరఫరాలపై ఆధారపడాల్సి వచ్చింది
- ఇక భారత్ మాట వింటాం: బార్ట్ డె వెవర్
- భారత్ మా జాబితాలో నెం.1
- భారత్ కీలక భాగస్వామి: బెల్జియం
- భారత్‌తో బంధాలు మరింత బలోపేతం
- CII కార్యక్రమంలో బెల్జియం ప్రధాని వ్యాఖ్య

మిగతాది 2లో



## మెలోనీ రికార్డు..

### ప్రధాని మోదీ శుభాకాంక్షలు

రెండో ప్రపంచ యుద్ధానంతరం సుదీర్ఘకాలం పదవిలో ఉన్న ఇటలీ ప్రధానిగా జార్జియా మెలోనీ రికార్డు నెలకొల్పారు. దీంతో ప్రధాని నరేంద్ర మోదీ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. మెలోనీ నాయకత్వంపై ఇటలీ ప్రజలు ఉంచిన నమ్మకానికి ఇదే నిదర్శనమన్నారు. భారత్-ఇటలీ ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంలో ఆమె స్నేహం కీలక పాత్ర పోషించిందని

మిగతాది 2లో

## నేపాల్.. ఇంకా ఆచూకీ లేని 275 మంది భారతీయులు



నేపాల్ జలప్రళయంలో 275 మంది భారతీయుల ఆచూకీ ఇంతవరకు తెలియరాలేదని భారత విదేశాంగ శాఖ వెల్లడించింది. నేపాల్‌లో చిక్కుకుపోయిన 166 మందిని అక్కడి సిబ్బంది రక్షించినట్లు తెలిపింది. 1,907 మంది భారతీయులు చైనా నుంచి నేపాల్‌కు సురక్షితంగా చేరుకున్నారని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జయస్వాల్ తెలిపారు. నేపాల్ వరదల్లో మరణించినవారి సంఖ్య 1,295కు చేరగా, సుమారు 5వేల మంది ఆచూకీ లభ్యం కాలేదు.

## ఆంధ్రా పేపర్ మిల్స్ యాజమాన్యంపై పవన్ ఆగ్రహం



మిగతాది 2లో

- గోదావరి కాలుష్యంపై పవన్ ఆగ్రహం
- సగం కాలుష్యం పేపర్ మిల్స్‌దేనని వ్యాఖ్య
- పన్నులు చెల్లించడం లేదని ఆరోపణ
- 12 ఏళ్లుగా పన్నులు చెల్లించలేదని వెల్లడి
- పన్నుల కోసం కోర్టుల్లో కాలయాపన

## నారాయణపేట, వికారాబాద్ జిల్లాల్లో సీఎం రేవంత్ పర్యటన



హైదరాబాద్: తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి నారాయణపేట, వికారాబాద్ జిల్లాల్లో పర్యటించారు. నారాయణపేట జిల్లా మద్దూరులో ప్రభుత్వం కొత్తగా నిర్మిస్తున్న సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల పనులను సీఎం పరిశీలించారు. పాఠశాల నిర్మాణ ప్రణాళికలను పరిశీలించి ప్రాంగణమంతా కలియతిరిగి అధికారులకు పలు సూచనలు చేశారు. భూములిచ్చిన రైతులతో మాట్లాడారు. ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం స్థానికులతో మాట్లాడి వారి నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. ఆ తర్వాత వికారాబాద్ జిల్లా హకీంపేట చేరుకున్న సీఎం.. విద్యా హబ్ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.

## బాసర నుంచి భద్రాచలం వరకు ఆలయాలన్నీ అభివృద్ధి చేస్తాం:

### మంత్రి పొంగులేటి



భద్రాచలం: భద్రాచలం సీతారామచంద్ర స్వామివారిని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దర్శించుకున్నారు. ప్రధాన ఆలయంలోని స్వామి వారి ఎదుట ప్రత్యేక పూజలు నిర్వహించారు. రూ.351 కోట్లతో చేపడుతున్న ఆలయ పునఃనిర్మాణ పనులను మంత్రి పరిశీలించారు. భద్రాద్రి ఆలయాన్ని భక్తులు మెచ్చేలా విశాలంగా, అత్యంత సుందరంగా పునర్నిర్మిస్తామని తెలిపారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరంలో ఉన్న అన్ని ఆలయాలను పుష్కరాల నాటికి అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్టు చెప్పారు. అందులోభాగంగానే రాములోరి ఆలయాన్ని, భద్రాచలం పట్టణాన్ని కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేస్తామని తెలిపారు.

## కొండా సురేఖను బీఆర్ఎస్‌లోకి తీసుకోం:

### మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి



మిగతాది 2లో

హైదరాబాద్: పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల్లో కొందరు తిరిగి బీఆర్ఎస్ )లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని.. వారిలో ఒకరిద్దరు మినహా ఎవరినీ తీసుకోబోమని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి తెలిపారు. మీడియాతో ఆయన చిట్‌చాట్ నిర్వహించారు. మాజీ మంత్రి కొండా సురేఖ అంశంపైనా జగదీశ్‌రెడ్డి స్పందించారు.

## కేరళంలో అమృతపురి ఆశ్రమాన్ని సందర్శించిన మంత్రి లోకేశ్




కొల్లాం: ఏపీ మంత్రి నారా లోకేశ్ (ఛీఘీఘ రాశీఎివంప్త్ర) కేరళంలో పర్యటించారు. కొల్లాం జిల్లాలోని అమృతపురి ఆశ్రమంతో పాటు అందులోని కాళీ దేవాలయాన్ని మంత్రి సందర్శించారు. అనంతరం మాతా అమృతానందమయి ఆశీస్సులు పొందారు. అమృత విశ్వవిద్యాపీఠాన్ని సందర్శించి.. క్యాంపస్‌లోని అమృత ఆయుర్వేద కళాశాలను పరిశీలించారు. అమృతపురి ఆశ్రమంలో లోకేశ్ సుమారు మూడు గంటల పాటు గడిపారు.

## వైకాపా నేత జక్కంపూడి రాజాపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు



మిగతాది 2లో

## తెలుగు రాష్ట్రాలకు కృష్ణా బోర్డు కీలక సూచనలు




హైదరాబాద్: తెలుగు రాష్ట్రాలకు కృష్ణా నదీ యాజమాన్య బోర్డు కీలక సూచనలు చేసింది. విద్యుత్ ఉత్పత్తి కోసమే జలాశయాల నుంచి నీటిని దిగువకు విడుదల చేయవద్దని సూచించింది. పోతిరెడ్డిపాడు నుంచి నీటి విడుదలను నియంత్రించాలని పేర్కొంది. రెండు రాష్ట్రాల తాగునీటి అవసరాలను పరిగణలోకి తీసుకోవాలని చెప్పింది. ఉమ్మడి జలాశయాల్లో తక్కువ నీరు ఉన్నందున పొదుపుగా వాడుకోవాలని సూచించింది. కష్టకాలంలో తాగునీటికే ప్రాధాన్యమివ్వాలని విభజన చట్టం చెబుతోందని కృష్ణా బోర్డు పేర్కొంది.

## ఏపీలో ఉత్తమ ఉపాధ్యాయుల జాబితా విడుదల



మిగతాది 2లో

## ఆ ప్రచారం నమ్మొద్దు.. బిగ్ అప్‌డేట్‌పై స్పందించిన కొండా సురేఖ



హైదరాబాద్: త్వరలో బిగ్ అప్‌డేట్ ఉంటుందని తాను ప్రకటించినట్టు జరుగుతున్న ప్రచారాన్ని మాజీ మంత్రి కొండా సురేఖ ఖండించారు. కొండా సురేఖ పేరుతో ఉన్న ఫేస్‌బుక్ ఖాతాలో "త్వరలో బిగ్ అప్‌డేట్ ఉంటుంది. 'వెయిట్ ఈజ్ ఆల్‌మోస్ట్ ఓవర్'.." అంటూ ఆసక్తికర పోస్టు వైరల్ అయింది. దీనిపై కొండా సురేఖ స్పందించి.. సోషల్ మీడియా వేదికగా ఓ ప్రకటన విడుదల చేశారు. "వివిధ సోషల్ మీడియా వేదికల్లో నా పేరుతో ప్రసారమవుతున్న పోస్టులతో మాకు ఎలాంటి సంబంధం లేదు. మీడియా ప్రతినిధులు, ప్రజలు కేవలం అధికారిక ఖాతాల ద్వారా వచ్చే సమాచారాన్ని మాత్రమే ప్రామాణికంగా తీసుకోవాలని కోరుతున్నాం" అని పోస్టు చేశారు.

TGTEL/25/A0827
ప్రజా దివాన్స్
తెలుగు దినపత్రిక
05-09-2026

# సంపాదకీయం

## ప్రజాస్వామ్యానికి శక్తులు ఉడిగాయా? ఉన్నాయా?

క్రమబద్ధంగా జరిగే ఎన్నికలూ, అధిక సంఖ్యలో పాల్గొనే ఓటర్లూ, శాంతియుతంగా ప్రభుత్వాలు మారటాలూ.. ప్రజాస్వామ్యమంటే ఇదే అనుకుంటాం. ఇలా చూస్తే మన ప్రజాస్వామ్యం ప్రపంచంలోనే ఘనమైందిగా కనిపిస్తుంది. ఏ దేశమూ మనకు సాటిరానిది గానే అనిపిస్తుంది. దీన్నే అసలుసిసలైన ప్రజాస్వామ్యంగా భావిస్తే అందరికంటే ర్యాంకుల్లో మనమే ముందుంటాం. కానీ వీ--డెమ్ (వెరైటీస్ ఆఫ్ డెమొక్రసీ) ఇనిస్టిట్యూట్ తాజాగా మన ప్రజాస్వామ్యానికి ఇచ్చిన ర్యాంకు చాలా దయనీయంగా ఉంది. 179 దేశాల్లో భారత్‌కు 106వ స్థానం లభించింది. కిందటి ఏడాది 100వ ర్యాంకు ఉంటే అది ఈ ఏడాది 106కు పడిపోయింది. అన్నిరకాల ప్రాథమిక హక్కులను హరించివేసిన 1975 నాటి ఎమర్జన్సీ కాలం తర్వాత దేశంలో ప్రజాస్వామ్యం ఇంతటి దుస్థితికి దిగజారటం ఇప్పుడేనని వీ--డెమ్ నివేదిక పేర్కొంది.

ఎన్నికల ద్వారా అధికారాన్ని కైవసం చేసుకునే పార్టీలూ, నేతలూ నియంతృత్వ పోకడలను ప్రదర్శిస్తూ, అసమ్మతిని నయానాభయానా అణచి, వ్యవస్థలన్నిటినీ నిర్వీర్యం చేసి.. తమకు ఎదురులేని రీతిలో వ్యవహారాలను నడపటాన్ని 'ఎలక్టోరల్ అటోక్రసీ'గా వర్ణించటం ఇటీవల కాలంలో బాగా పెరిగింది. భారత్‌ను ఆ కోవలోకి చేర్చటమే కాదు... తాజా నివేదికలో మన దేశాన్ని పాకిస్థాన్, కజకిస్థాన్ సరసన వీడెమ్ నివేదిక నిలబెట్టింది. న్యాయవ్యవస్థలో జవాబుదారీతనం లోపించటం, ఎన్నికల సంఘం స్వయం ప్రతిపత్తితో వ్యవహరించలేకపోవటం, ప్రభుత్వ యంత్రాంగంలో నిష్పాక్షికత గణనీయంగా క్షీణించటం అనేవి ఒక ప్రజాస్వామ్య దేశంగా భారత్ ర్యాంకు పడిపోవటానికి కారణాలుగా వీ--డెమ్ వ్యాఖ్యానించింది. భావవ్యక్తీకరణ స్వేచ్ఛకు అడ్డంకులూ, పౌరసమాజానికి తన గళం వినిపించటంలో వివిధ రూపాల్లో ఎదురయ్యే ఇబ్బందులూ భారత ప్రజాస్వామ్య నాణ్యతను బాగా దెబ్బతీశాయని కూడా విమర్శించింది. ఎలక్టోరల్ అటోక్రసీ మీదే గాక, 'డెమొక్రటిక్ బ్యాక్‌స్లైడింగ్' అనే పేరు మీద కూడా ఇటీవల కాలంలో చాలా రచనలు వచ్చాయి. ఎలక్టోరల్ అటోక్రసీ అన్నా, డెమొక్రటిక్ బ్యాక్‌స్లైడింగ్ అన్నా అర్థంలో పెద్దగా తేడాలేదు. ప్రజాస్వామ్యం అన్ని విధాలుగా దిగజారి ఆలోచనల్లో ఆచరణలో నియంతృత్వ ధోరణులు పెరుగుతున్నాయని చెప్పటానికే ఆ రెండు పదబంధాలను వాడుతున్నారు.

ప్రజాస్వామ్య క్షీణతా, నియంతృత్వ ధోరణుల పెరుగుదల ప్రపంచవ్యాప్తంగా ప్రబలం అవుతుంటే, వాటి తాలూకూ విపరిణామాల వల్ల నష్టపోయేది సాధారణ ప్రజలే. ముఖ్యంగా పెద్దగా ఆస్తిపాస్తులూ లేకుండా వేతనాల మీద ఆధారపడేవారే అందులో ప్రధానంగా ఉంటారు. సంపదలో, ఆదాయంలో వాటా తక్కువగా ఉన్నవాళ్లే గొంతెత్తాల్సి వస్తుంది. అలా ఎత్తే అవకాశాలను తగ్గించటం ప్రజాస్వామ్య దేశాల్లో కూడా ఎక్కువవుతోంది. ఆర్థిక అంతరాలు విపరీతంగా పెరిగిపోతున్న నేపథ్యంలో మత, జాతి విద్వేషాల చుట్టూ ప్రజలను ఊపేసే నాయకులు రంగం మీదకు వస్తారు. వీళ్లందరూ ఎన్నికల్లో మెజారిటీ జనాభిమానం పొందుతారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాస్వామ్యాన్ని లోపల నుంచీ బలహీనపరుస్తారు. 2000 సంవత్సరం తర్వాత అన్ని దేశాల్లో ఆర్థిక అంతరాలు విపరీతంగా పెరిగాయి. వీటితోపాటే అరచేతిలో వైకుంఠాన్ని చూపిస్తామనే జనాకర్షక నేతల ప్రాబల్యమూ పెరిగింది. భారత్ లాంటి దేశాల్లోనే కాదు... అమెరికాలో సైతం ప్రజాస్వామ్య క్షీణతపై ఆలోచనాపరుల్లో భయం పట్టుకుంది. డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని ప్రజాస్వామ్య వ్యవస్థలను బహిరంగంగా తూలనాడటం, ఫలానా విధంగా తీర్పులు ఇవ్వాలని న్యాయస్థానాలను హెచ్చరించటం, చట్టసభలను ఖాతరు చేయకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవటం లాంటివి ప్రపంచ దేశాలన్నిటి మీదా ప్రభావం చూపుతున్నాయి. అన్నింటా అమెరికా వైపుచూసే వివిధ దేశాల్లోని పాలకులకు తాము ఆ దారిలో ఇంకా ఎక్కువ వేగంగా అడుగులు వేసేలా అవి ప్రేరణను ఇస్తున్నాయి.

ప్రజాస్వామ్యానికి అన్ని వైపుల నుంచి ఇలా సమస్యలు చుట్టుముడుతున్న నేపథ్యంలో దాని మనుగడపైనే సందేహాలు తలెత్తుతున్నాయి. ఆర్థికశాస్త్రంలో రెండేళ్ల క్రితం నోబెల్ బహుమతి పొందిన డరాన్ అసెమోగ్లూ ఈ సమస్యలన్నిటినీ విశ్లేషిస్తూ 'ఉదారవాద ప్రజాస్వామ్యానికి ఏమైంది?' అంటూ తాజాగా ఒక సమగ్ర పుస్తకాన్ని ప్రచురించారు. ప్రజాస్వామ్యం నిలబడాలంటే ఏం చేయాలన్నదే ఆయనకు ప్రధానం కాబట్టి ఆ కోణంలోనే కొన్ని ప్రతిపాదనలు చేశారు. ఆధునిక రాజకీయాల్లో ప్రజాస్వామ్యాన్ని అత్యుత్తమ వ్యవస్థగా, జీవన విధానంగా భావించే వారికి ఆయన ప్రతిపాదనలు ఆలోచనాత్మకంగా ఉంటాయి. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే దాన్ని మళ్లీ సాధారణ ప్రజల జీవితాలను మెరుగుపరచేలా చేయగలగాలి. దాన్నే ఆయన 'వర్కింగ్ క్లాస్ లిబరలిజం'గా వర్ణించారు. అమెరికా, పశ్చిమయూరపు దేశాల్లో రెండో ప్రపంచయుద్ధం ముగిసిన నాటి నుంచి దాదాపు 30 ఏళ్లు ప్రజల జీవనప్రమాణాలు విశేషంగా మెరుగుపడ్డాయి. ఆర్థికరంగాన్నీ, ప్రజల, కార్మికుల బాగోగులనూ మార్కెట్ శక్తులకే వదలివేయకుండా ప్రభుత్వాలు జాగ్రత్తలు తీసుకున్నాయి. ప్రజల సామాజిక, ఆర్థిక సంక్షేమాన్ని పాలనకు ముఖ్య కర్తవ్యంగా భావించాయి. ఈ కారణంగానే ప్రజలు ఉదార ప్రజాస్వామ్యంలో నమ్మకాన్ని పెంచుకున్నారు. ప్రజాస్వామ్య రాజకీయ వ్యవస్థ తమకు అండగా ఉంటుందని భావించారు. 1950ల తర్వాత పరిశ్రమలు పెరిగాయి. ఉద్యోగాలు పెరిగాయి. కార్మికుల జీతాలు పెరిగాయి. మధ్యతరగతి విస్తరించింది. ప్రభుత్వసేవలు మెరుగయ్యాయి. విద్య, ఆరోగ్య రంగాల్లో ఎంతో పురోగతి సాధ్యమైంది. ఆర్థికాభివృద్ధి ఫలితాలు అన్నివర్గాల ప్రజలకూ చేరటం వల్ల 'ఈ వ్యవస్థలో నాకూ స్థానం ఉంది' అన్న భావన ప్రజల్లో బలపడింది.

ఒకప్పుడు స్వేచ్ఛకూ, ప్రజాస్వామ్యానికీ, ఆర్థికాభివృద్ధికీ విజయవంతమైన నమూనాగా లిబరల్ డెమొక్రసీ కనపడింది. ఇప్పుడు దానికి గండిపడింది. ప్రజలతో ఆర్థిక, రాజకీయ సంబంధాన్ని క్రమంగా డెమొక్రసీ కోల్పోయింది. ఇది ఒక్కసారిగా జరగలేదు. 1980ల తర్వాత మొదలై 2000ల తర్వాత తీవ్రమైంది. 'మా ఉద్యోగాలు భద్రంగా లేవు. మా ఆదాయం పెద్దగా పెరగటం లేదు. మా పిల్లల భవిష్యత్తు మాకంటే మెరుగ్గా ఉంటుందన్న నమ్మకం కలగటం లేదు. రాజకీయ నాయకులు మా వినతులను వినటం లేదు. దేశం అభివృద్ధి అవుతోంది. కానీ ఆ ప్రయోజనం మాకు తగినంతగా దక్కటం లేదు' అన్న మాటలు సగటు మనుషుల నుంచి వినిపించటం ఇప్పుడు సాధారణమైంది. 'ప్రతి వ్యక్తికీ తనకు నచ్చినట్లు జీవించే స్వేచ్ఛ ఉంది'.. లిబరలిజం అంటే అంతకు మించి ఏముంటుంది? అని అనుకుంటే సంక్షోభం అర్థంకాదు. నచ్చినట్లు జీవించే స్వేచ్ఛ ఉండటం వల్ల జీవన ప్రమాణాలు వాటంతట అవే పెరగవు. స్వేచ్ఛను ఉపయోగించుకుని మెరుగైన జీవితాన్ని ఏర్పరచుకునే పరిస్థితులనూ, అవకాశాలనూ ప్రభుత్వాలు సృష్టించాలి. ఒకప్పుడు లక్షలాది కార్మికుల అవసరం ఉండేది. కార్మికులు కూడా సంఘటితంగా ఉండి డిమాండ్లు సాధించుకునేవారు. ఎక్కువ జీతాల కోసం పోరాడగలిగేవారు. వారికి రాజకీయ ప్రాధాన్యత ఉండేది. ఇప్పుడన్నీ పోయాయి. ఆటోమేషన్ పెరిగింది. ఫ్యాక్టరీలు కనుమరుగయ్యాయి. కార్మిక సంఘాలు బలహీనపడిపోయాయి. 1990ల తర్వాత (పోస్ట్ ఇండస్ట్రియల్) బాగా ఉన్నత చదువులు చదివిన వారికీ, టెక్నాలజీ నిపుణులకూ ప్రాధాన్యం పెరిగింది. ఉద్యోగాలన్నీ ఫైనాన్స్, బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, ఐటీ రంగాలకు తరలిపోయాయి. సాధారణ చదువులు చదివినవారు వెనుకబడిపోయారు. వేతనాల్లోనూ విపరీత వ్యత్యాసాలు పెరిగాయి. సంప్రదాయ పరిశ్రమలు, రంగాలపై ఆధారపడినవాళ్లు స్థిరత్వాన్ని కోల్పోయారు. అందుకే కొద్ది ఉద్యోగాలను మాత్రమే కల్పించే విధానాలకు పెద్దపీట వేసిన నిపుణుల పట్ల వ్యతిరేకత ప్రబలింది. రాజకీయాల్లోనూ ఉన్నతవర్గాల ప్రాబల్యం పెరిగింది. వీరందరిపై మధ్య, కింది వర్గాల ప్రజల్లో ఉన్న అసంతృప్తిని ఉపయోగించుకుని ట్రంప్ లాంటి నేతలు అధికారంలోకి వచ్చారు. ఉద్యోగ అవకాశాలు లేకుండా చేస్తున్న విధానాలపైనా, వాటి సృష్టికర్తపైనా పోరాడుతున్నామంటూ ఉద్రేక ప్రసంగాలు చేసి ఎన్నికల్లో గెలిచారు.

ఐటీ విప్లవం, ఆటోమేషన్ కలిగించిన సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిణామాల నుంచి కృత్రిమమేధ (ఏఐ) కూడా ప్రజలను గట్టెక్కించలేదు. ఏఐని ఎవరికి ఉపయోగపడేలా అభివృద్ధి చేస్తున్నారో పరిశీలిస్తే కానీ దాని ప్రభావం అర్థంకాదు. కార్మికులను తొలగించటం, నిరుద్యోగ భయాన్ని మరింత పెంచటం, వీటితో పాటు అసమానతలు మరింత హెచ్చేలా చేయటం... ఏఐ వల్ల జరిగితే సంక్షోభం యథాతథంగా ఉంటుంది. ప్రజాస్వామ్యంలో నమ్మకం మరింతగా సడలిపోతుంది. ప్రస్తుత రాజకీయ వ్యవస్థ తమకు ఏమీ చేయటం లేదన్న భావనను మరింత ఎక్కువ చేస్తుంది. లిబరల్ డెమొక్రసీని కాపాడుకోవాలంటే అది మళ్లీ సాధారణ ప్రజల జీవితాల మెరుగుదలకు తోడ్పడాలి. గౌరవంగా జీవించగల ఉద్యోగాలను కల్పించాలి. ఏమీ చేయలేని అశక్తులుగా ఉద్యోగులను మార్చకూడదు. అభివృద్ధి ఫలాలు (షేర్డ్ ప్రాస్పరిటీ) విస్తృతంగా ప్రజలకు చేరాలి. విధాన నిర్ణయాల్లో కేంద్రీకరణకు స్వస్తిపలకాలి. ఒక్కమాటలో చెప్పుకోవాలంటే ప్రజలకు సామాజిక, ఆర్థిక, ఉద్యోగ భద్రతనూ, నిజమైన రాజకీయ భాగస్వామ్యాన్నీ అందిస్తేనే లిబరల్ డెమొక్రసీ భవిత పదిలంగా ఉంటుంది. అది చేయలేనప్పుడు ప్రజలు ప్రత్యామ్నాయాల వైపు చూస్తారు. లిబరల్ డెమొక్రసీకి అప్పుడు అసలైన ప్రమాదం ముంచుకొస్తుంది.

## వైకాపా నేత జక్కంపూడి రాజాపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు

మొదటిపేజీ తరువాయి

నల్లజర్ల: తూర్పు గోదావరి జిల్లా రాజానగరం వైకాపా మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా (జీుఎఎుఎజూబఎఅ ఋయిఋ)పై నల్లజర్ల పోలీసు స్టేషన్‌లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. ఈ నెల 2న దూబచర్లలో జరిగిన వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజును కించపరిచేలా జక్కంపూడి రాజా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దీనిపై దూబచర్లకు చెందిన తెదేపా నాయకుడు బోడిగడ్ల నాగరఘు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జక్కంపూడి రాజాపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఆంజనేయబాబు తెలిపారు.

## కొండా సురేఖను బీఆర్ఎస్‌లోకి తీసుకోం:

మొదటిపేజీ తరువాయి

"పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను బీఆర్ఎస్‌లోకి తీసుకునేది లేదని చాలా మంది నేతలకు ఇప్పటికే చెప్పాం. కొండా సురేఖను కూడా పార్టీలోకి తీసుకోం. బీఆర్ఎస్‌లోకి వచ్చేందుకు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి దరఖాస్తు చేసినా ఆయన్ను తీసుకునేది లేదు. ఎన్నికలకు ముందు కోమటిరెడ్డి సోదరులు బీఆర్ఎస్‌లోకి వస్తామంటే పార్టీ తిరస్కరించింది. రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇస్తే డబ్బులకు అమ్ముడుపోయినట్టే. ఆరోపణలు చేసింది కొండా సురేఖ కాదు.. ఆమె కుమార్తె. గతంలో రాజగోపాల్‌రెడ్డితో పాటు చాలా మంది నేతలు నేరుగా పార్టీపై ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ అధిష్ఠానాన్ని, ఏఐసీసీ ఇన్‌ఛార్జ్‌లను తప్పుబట్టారు" అని జగదీశ్‌రెడ్డి అన్నారు.

## ఆంధ్రా పేపర్ మిల్స్ యాజమాన్యంపై పవన్ ఆగ్రహం

మొదటిపేజీ తరువాయి

**తప్పు సరిదిద్దుకునే అవకాశం ఇచ్చాం**
**ఇక ఉపేక్షించం: పవన్**
**పేపర్ మిల్స్‌పై కఠిన చర్యలు తీసుకుంటాం**

అమరావతి: ఆంధ్రా పేపర్ మిల్స్ యాజమాన్యం వైఖరిపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజమహేంద్రవరం వద్ద గోదావరి కాలుష్యంలో సగం ఆంధ్రా పేపర్ మిల్స్‌దేనని ఆక్షేపించారు. నదిలోకి కాలుష్యాన్ని విడిచిపెడుతూ పన్నులు మాత్రం ఎగ్గొడుతున్నారన్నారు."ఆంధ్రా పేపర్ మిల్స్.. పన్నులు చెల్లించి పుష్కరకాలం దాటింది. పన్నులు చెల్లించమంటే కోర్టులకెళ్లి కాలయాపన చేస్తున్నారు. పన్నులు చెల్లించేందుకు ఇంతటి బాధ్యతారాహిత్యం ఎందుకు? తప్పు సరిదిద్దుకునే అవకాశం ఇచ్చినా స్పందించడం లేదు. నోటీసు పంపి 3 నెలల సమయం ఇచ్చినా కనీస స్పందన లేదు. ఆంధ్రా పేపర్ మిల్స్‌పై ఇక ఉపేక్షించం.. కఠిన చర్యలు తీసుకుంటాం" అని పవన్ పేర్కొన్నారు.ంది.

## ఆధ్యాత్మికతతోనే సమాజంలో శాంతి, ఐక్యత: ఎమ్మెల్యే



చినగంజాం: ఆధ్యాత్మికతతోనే సమాజంలో శాంతి, ఐక్యత ఉంటుందని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. సంతరావూరులో శుక్రవారం వైభవంగా శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణ భూమిపూజలో ఎమ్మెల్యే అన్నారు. గ్రామానికి చెందిన ముద్దన శివరామ కృష్ణ , రమాదేవి, వారి కుటుంబ సభ్యులు రూ.35 లక్షల విరాళంగా అదించగా, రూ.70 లక్షలు సీఎజీఎఫ్ నిధులను ఎమ్మెల్యే మంజూరు చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆలయ పునర్నిర్మాణ పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా సకాలంలో పూర్తికావాలని ఆకాంక్షించారు. దేవాలయాలు కేవలం పూజా స్థలాలు మాత్రమే కాదని, ప్రజల ఆధ్యాత్మిక చైతన్యానికి, సామాజిక ఐక్యతకు కేంద్రాలుగా నిలుస్తాయని అన్నారు. తరతరాలుగా గ్రామ ప్రజల విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన ఆలయాన్ని పునర్నిర్మించుకోవడం ఆనందదాయకమన్నారు. దేవాలయాల అభివృద్ధి, పునరుద్ధరణకు ప్రభుత్వం, దాతల సహకారంతో అవసరమైన సహాయాన్ని అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో సంతరావూరు పీఏసీఎస్ చైర్ పర్సన్ యార్లగడ్డ లక్ష్మీతో పాటు పలువురు దాతలు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## గుంటూరు బాలిక కిడ్నాప్ కేసు.. హరియాణాలో నిందితుడి అరెస్ట్

గుంటూరు: గుంటూరు బాలిక కిడ్నాప్ కేసులో నిందితుడిగా ఉన్న షేక్ జాన్‌సైదాను పోలీసులు అరెస్ట్ చేశారు. హరియాణా కర్నాల్‌లోని ఓ హోటల్‌లో నిందితుడిని పట్టుకున్నారు.

గుంటూరులో పదోతరగతి చదువుతున్న విద్యార్థినిని షేక్ జాన్‌సైదా మాయమాటలు చెప్పి తీసుకెళ్లాడు. బాలిక కిడ్నాప్‌పై ఆమె తండ్రి హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ వేశారు. బాలిక ఆచూకీ కనిపెట్టడంలో పోలీసుల వైఫల్యంపై హైకోర్టు ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. దీంతో ఈ కేసుపై డీజీపీ హరీశ్‌గుప్తా ప్రత్యేక సిట్ ఏర్పాటు చేసి విచారణ చేయించారు. ఈ క్రమంలో హరియాణాలో నిందితుడి ఆచూకీని పోలీసులు కనుగొన్నారు.

## భారత్ ముందే హెచ్చరించింది.. మేం వింటేగా!

మొదటిపేజీ తరువాయి

చైనా విషయంలో భారత్ తమను ముందుగానే హెచ్చరించిందని బెల్జియం ప్రధాని బార్ట్ డె వెవర్ అన్నారు. కానీ, అప్పుడు తాము వినకపోవడం వల్ల ఐరోపా దేశాలు అనేక సమస్యలు ఎదుర్కొన్నట్లు తెలిపారు. చౌకగా దొరికే విదేశీ వస్తువుల దిగుమతికి అనుమతించడంతో యూరప్ దేశాలను అవి ముంచెత్తాయని పేర్కొన్నారు. దీంతో ఐరోపా దేశాల్లో పరిశ్రమలు దెబ్బతినడమే కాకుండా విదేశీ సరఫరాదారులపై ఆధారపడాల్సి వస్తోందన్నారు. దిల్లీలో జరిగిన కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ కార్యక్రమంలో బార్ట్ డె వెవర్ పాల్గొని మాట్లాడారు.

"గడిచిపోయిన రోజులు ఐరోపాకు ఓ కఠినమైన వాస్తవాన్ని తెలియజేశాయి. చాలా కాలంగా మార్కెట్లలో విదేశీ ఉత్పత్తులను తక్కువ ధరలకే అమ్ముతుంటే చూస్తూ ఉండిపోయింది. దీంతో పారిశ్రామిక పునాది పూర్తిగా బలహీనపడిపోయింది. కొందరు దీనిని అవకాశంగా ఉపయోగించుకొని మేం పూర్తిగా వారిపై ఆధారపడేలా చేశారు (యూరోపియన్ మార్కెట్లలో చైనా వస్తువుల డంపింగ్‌ను పరోక్షంగా ప్రస్తావిస్తూ). కానీ, ఈ విషయాన్ని ఐరోపా కంటే ముందే భారత్ గుర్తించింది. ఇతర దేశాలపై ఆధారపడొద్దని మోదీ (గవీ ఛీుతీవఅంతీు వీశీఽఱ)అప్పుడే మమ్మల్ని హెచ్చరించారు. కానీ మేం వినలేదు. ఇకపై వింటాం' అని బెల్జియం ప్రధాని పేర్కొన్నారు.

మా జాబితాలో భారత్ నెం.1..

భౌగోళిక రాజకీయ అనిశ్చితి సమయంలో బ్రస్సెల్స్ ఇప్పుడు భారత్‌ను ఒక కీలక, విశ్వసనీయ భాగస్వామిగా చూస్తోందని బార్ట్ డె వెవర్ పేర్కొన్నారు. ప్రపంచ దేశాల జాబితాలో భారత్ లేకపోతే వారు ఓ ముఖ్యమైన స్నేహితుడిని కోల్పోతున్నట్లేనని అన్నారు. వాణిజ్య విధానాలను ఆకస్మికంగా మారుస్తూ.. సుంకాలు విధించే దేశాలు విశ్వసనీయమైనవి కావని తెలిపారు. విశ్వాసం ఆధారంగా సంబంధాలు నిర్మించుకోగల భాగస్వాములు బెల్జియంకు ఎంతో అవసరమని తెలిపారు. భారత్‌తో బంధాలను ఆర్థికంగా, రాజకీయంగానే కాకుండా వ్యూహాత్మకంగానూ మరో స్థాయికి తీసుకెళ్లాలని తాము కోరుకుంటున్నట్లు తెలిపారు.

## మెలోనీ రికార్డు.. ప్రధాని మోదీ శుభాకాంక్షలు

మొదటిపేజీ తరువాయి

ఇక ముందు కూడా ఆమె మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఇరు దేశాల భవిష్యత్తు కోసం ఇటలీతో సన్నిహిత సహకారాన్ని కొనసాగించడానికి భారత్ ఎదురుచూస్తోందని పేర్కొన్నారు.

**మెలోనీ రికార్డు..**

జార్జియా మెలోని ప్రభుత్వం ఇటలీ రాజకీయ చరిత్రలో ఒక అరుదైన రికార్డును నెలకొల్పింది. మెలోనీ 1,413 రోజుల పాటు నిరంతరాయంగా అధికారంలో కొనసాగి.. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత సుదీర్ఘకాలం పదవిలో ఉన్న ప్రధానిగా నిలిచారు. రెండో ప్రపంచ యుద్ధం ముగిసినప్పటి నుంచి అక్కడి ప్రభుత్వాలు సగటున 14 నెలలు మాత్రమే అధికారంలో ఉన్నాయి. గత 80ఏళ్లలో ఇటలీ 68 ప్రభుత్వాలను చూసింది. అందుకు భిన్నంగా మెలోని ప్రభుత్వం రాజకీయ సంక్షోభాలు లేకుండా 2022 నుంచి నిరంతరాయంగా అధికారంలో కొనసాగుతోంది.

## ఏపీలో ఉత్తమ ఉపాధ్యాయుల జాబితా విడుదల

మొదటిపేజీ తరువాయి

అమరావతి: 2026 సంవత్సరానికి గాను ఉత్తమ ఉపాధ్యాయుల జాబితాను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. పాఠశాల విద్యాశాఖ నుంచి 79 మంది, ఇంటర్ బోర్డు నుంచి 24 మందిని ఎంపిక చేసింది. ఉపాధ్యాయులు, హెచ్ఎంలు, లెక్చరర్లు, ప్రిన్సిపాళ్ల పేరుతో జీవో జారీ చేసింది. రాష్ట్రస్థాయి కమిటీ సిఫార్సుల మేరకు ఈ అవార్డులను ఖరారు చేశారు. శనివారం గురుపూజోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులను ప్రభుత్వం సత్కరించను

## ఆ సన్నని గొంతే ఆశలు నింపి.. నేపాల్ టన్నెల్ ఆపరేషన్‌లో అద్భుతం!



నేపాల్ విలయంలో గల్లంతైన తమవారు బతికి వస్తారనే ఆశలు సన్నగిల్లుతోన్న వేళ ఓ అద్భుతం జరిగింది. 9 రోజులుగా ఎదురుచూసి.. కొందరి కర్మకాండలు కూడా చేస్తున్న సమయంలో టన్నెల్ నుంచి ఇద్దరు సజీవంగా బయటపడటం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది . భోటెకోషి నది ఉప్పొంగడంతో 60 మెగావాట్ల హైడ్రో పవర్ ప్రాజెక్ట్ పూర్తిగా దెబ్బతినగా.. పలువురు సిబ్బంది త్రిశూలి 3ఏ టన్నెల్‌లో చిక్కుకుపోయారు. అలా కొట్టుకుపోయిన వారి సంఖ్య 42గా తెలుస్తోంది. తాజాగా సహాయ సిబ్బంది ఇద్దరిని రక్షించడంతో మిగిలిన వారూ ప్రాణాలతో బయటపడతారనే ఆశలు చిగురించాయి. మెకానికల్ ఫోర్‌మెన్ సంజయ్ సాహ్, మెకానికల్ సూపర్‌వైజర్ కబీర్ మహర్జన్‌ను సొరంగంలో 170 మీటర్ల లోతు నుంచి కాపాడినట్లు నేపాల్ ఆర్మీ ప్రతినిధి బ్రిగేడియర్ జనరల్ రాజారామ్ బాస్నెట్ వెల్లడించారు.

సహాయక చర్యలను పర్యవేక్షించే అధికారులు, నిపుణులు వెల్లడించిన వివరాల ప్రకారం.. మామూలుగా సొరంగం వంటి భూగర్భ ప్రాంతాల్లో కార్మికులు, పర్యాటకులకు సురక్షితమైన ఆక్సిజన్‌తో కూడిన ఎయిర్ ప్యాకెట్స్, ట్రాప్డ్ వాటర్ ఉంటాయి. టన్నెల్ లోపల హానికర వాయువుల కారణంగా ప్రాణాలు కోల్పోకుండా బయటనుంచి పైపులు ద్వారా ఆక్సిజన్ పంపుతుంటారు. మరోవైపు, టన్నెల్ (చీవజూఖశ్రీ ౧బఅఅవశ్రీ =వం౨బవ)లో చిక్కుకుపోయిన సందర్భంలో తమను తాము రక్షించుకోవడానికి ఎత్తుగా ఉన్నవైపు వస్తుంటారు. కానీ, నేపాల్ (చీవజూఖశ్రీ) జల ప్రళయంలో రాళ్లు, వరద, బురద పెద్ద ఎత్తున కొట్టుకురావడంతో అవి వారిని కిందికి నెట్టేసి ఉండొచ్చు కూడా.

చిక్కుకున్న వారు ప్రాణాలతో ఉన్నారా..? లేరా..? అనే ఊగిసలాట మధ్య సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. బండరాళ్లు, శిథిలాలు తొలగిస్తుండగా.. సమీపానికి వెళ్లేకొద్దీ వారికి లోపల ఉన్నవారి గొంతు సన్నగా వినిపించింది. లోపల దొరికిన నీరు, ఆహారంతో ప్రాణాలు నిలబెట్టుకున్న ఇద్దరు వ్యక్తులు సహాయక సిబ్బందికి కనిపించారు. ప్రమాదకర పరిస్థితుల్లో వారు సొరంగంలోకి దిగి, ఆ ఇద్దరినీ బయటకు తీసుకొచ్చిన దృశ్యాలను నేపాల్ ఆర్మీ 'ఎక్స్' వేదికగా షేర్ చేసింది. "ఆశ అందించిన అద్భుత విజయం ఇది" అని పేర్కొంది.

"ఈ రెస్క్యూ ఆపరేషన్ అన్నింటినీ తిరగరాస్తోంది (చీవజూఖశ్రీ ౧బఅఅవశ్రీ =వం౨బవ). ఎందుకంటే ఇంతకముందెప్పుడు ఈ స్థాయిలో విద్యుత్ కేంద్రాలు ధ్వంసమై, పలు సొరంగాల్లో సహాయక చర్యలు చేపట్టిన పరిస్థితి లేదు. కార్ల పరిమాణంలో ఉన్న రాళ్లను పగలగొట్టాం. ఇద్దరిని కాపాడటంతో లోపల ఉన్నవారు బతికే ఉండొచ్చనే అనుమానానికి ఇప్పుడు మాకు ఆధారం లభించింది. మేం పడిన శ్రమకు ఫలితం కనిపిస్తోంది" అని ఈ ఆపరేషన్‌ను పర్యవేక్షిస్తున్న టన్నెల్ రెస్క్యూ ఎక్స్‌పర్ట్ ఆర్నాల్డ్ డిక్స్ జాతీయ మీడియాతో అన్నారు. 2023లో ఉత్తరాఖండ్ టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్‌లో కీలకంగా వ్యవహరించిన ఆస్ట్రేలియాకు చెందిన ఈ నిపుణుడు.. భారత్‌కు సుపరిచితులు. ప్రస్తుతం టన్నెళ్ల వద్ద సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.ఇది పునర్జన్మ.. ఇది తనకు పునర్జన్మ అని మెకానికల్ ఫోర్‌మెన్ సంజయ్ సాహ్ అన్నారు. ప్రాణాపాయ స్థితిలో హరే కృష్ణ మహామంత్రాన్ని జపిస్తూనే ఉన్నానని చెప్పారు.

# అనాధలైన పిల్లలకు ఆర్థిక సహాయాన్ని అందించిన

**– చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు దంపతులు**

ముస్తాబాద్/ సెప్టెంబర్ 4 ప్రజా దివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం దుమాల గ్రామంలో తల్లిదండ్రులను కోల్పోయి అనాధలైన వారు జాల పెల్లి శంకర్, రాజు వీరి అమ్మ గత సంవత్సరంల క్రితం ఆరోగ్యం బాగాలేక చనిపోవడం జరిగింది వారి తండ్రి జాల పెల్లి సత్తయ్య 25 రోజుల క్రితం ఆరోగ్యం బాగాలేక అకస్మాత్తుగా మరణించడం జరిగింది ఇద్దరు పిల్లలు అనాధలు ఒక్క కుమారుడు మతిస్థిమితం లేని వికలాంగుడు ఉన్నాడు వీరిది చాలా నిరుపేద బీద కుటుంబం తండ్రి చనిపోగా అంత్యక్రియలకు చేతిలో చిల్లిగవ్వ లేకపోవడంతో గ్రామస్తుల కుల సభ్యుల సహకారంతో అంత్యక్రియలు నిర్వహించారు మిగిలిన ఇద్దరు పిల్లలకు ఎవరు అమ్మానాన్న దిక్కులేని అనాధలుగా మిగిలారు ఇట్టి విషయాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడెం గ్రామానికి చెందిన చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు దంపతులకు ముస్తాబాద్ కొల్లూరి శంకరయ్య సమాచారం అందించగా మానవత దృక్పథంతో అమ్మానాన్న లేని అనాధలకు నేను తోడున్నాను అంటూ తన వంతు సహాయంగా చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు దంపతులు పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని గూడెం గ్రామానికి చెందిన చిట్నేని అంజన్ రావు శ్రీనివాసరావు ఎల్లారెడ్డిపేట మండలం దుమాల గ్రామ సర్పంచ్ శరబందు ఆధ్వర్యంలో శుక్రవారం బాధిత కుటుంబానికి గ్రామస్తులతో కలిసి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శరబందు మాట్లాడుతూ మానవత దృక్పథంతో పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అమ్మానాన్న లేని అనాధలకు సహాయాన్ని అందించిన చిట్నేని మాధవి వెంకటేశ్వర దంపతులకు దుమాల గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు అమ్మ నాన్న లేని అనాధలకు ఎవరైనా దాతలు ఉంటే ఆర్థిక సహాయాన్ని అందించి కుటుంబానికి అండగా



ఉండాలని విజ్ఞప్తి చేశారు ఆర్థిక సహాయాన్ని అందించాల్సిన ఫోన్ నెంబర్ 9666778831 అందే సతీష్ ఫోన్ పే గూగుల్ పే ఈ కార్యక్రమంలో చిట్నేని అంజన్ రావు, చిట్నేని శ్రీనివాసరావు, కొల్లూరు శంకరయ్య, సర్పంచ్ సోమారపు శరబందు జాలపల్లి దేవయ్య కదిరి రమేష్ ఉల్లి దేవరాజ్ మానుక కుమార్ యాదవ్ ఇప్ప రవీందర్ రెడ్డి సిరిపురం రాజిరెడ్డి మొగుళ్ళ గోపాల్ , సకినాల కృష్ణ సోమవారం సుధాకర్ ఆంజనేయులు పాండవుల ప్రవీణ్ అంకం వెంకటేష్ కదిరి శ్రీనివాస్ కొత్తింటి ఎల్లారెడ్డి అందే రాములు తదితరులు పాల్గొన్నారు

# గ్యారంటీల అమలు చేయాలి.. సిరిసిల్లలో బీఆర్ఎస్ వంటావార్పు

**– కాంగ్రెస్ హామీలపై నిరసన.. తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద ఆందోళన**

రాజన్న సిరిసిల్ల జిల్లా / సెప్టెంబర్ 4 ప్రజాదివాస్



ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ప్రభుత్వం ఏర్పడి వెయ్యి రోజులు పూర్తయినా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరలేదని పేర్కొంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు శుక్రవారం సిరిసిల్ల పట్టణంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. నాలుగో రోజు కొనసాగిన ఆందోళనల్లో భాగంగా స్థానిక కొత్త బస్టాండ్‌లోని తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వంటావార్పు నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మహిళలు, వృద్ధులు, వికలాంగులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన మాటను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకునే వరకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగుతాయని నాయకులు స్పష్టం చేశారు.

# మహిళలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి...

**– కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లను కొనసాగించాలి**

**– టిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు కళా తిరుపతి నాయక్**

వీర్నపల్లి సెప్టెంబర్ 4 ప్రజా దివాస

బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల శాసనసభ్యులు కేటీ రామారావు పిలుపు మేరకు వీర్నపల్లి మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ మండల మహిళా విభాగం అధ్యక్షురాలు గుగులోత్ కల తిరుపతి నాయక్ ఆధ్వర్యంలో నాలుగవ రోజు రోజు నిరసన కార్యక్రమమును మహిళలతో కలిసి నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గుజ్జల రాజిరెడ్డి, మాజీ జెడ్పిటిసి కళావతి సురేష్ నాయక్, స్థానిక సర్పంచ్ జ్యోత్స్న అరుణ్ కుమార్ హాజరైనారు. ఈ సందర్భంగా వారు




మాట్లాడుతూ 420 హామీలు ఇచ్చి అనేక అబద్దాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు అనేక అబద్దాల మాటలు చెప్పి గద్దెనెక్కి మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం చాలా దురదృష్టకరమని అన్నారు. మహిళలకు 2500 రూపాయలను ఇస్తానని, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లకు 1, 00016 రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తానని, ఒంటరి మహిళలకు 4000లు, వికలాంగులకు 6000 పెన్షన్లను ఇస్తానని ఇంటర్మీడియట్ విద్యార్థులతోపాటు హైయర్ చదువులు చదువుకున్న అమ్మాయిలకు స్కూటీలు ఇస్తానని, మాట ఇచ్చి ఇవ్వకపోవడం సిగ్గుచేటు అన్నారు. మహిళలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలుపరచాలని లేని ఎడల బిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం మహిళలతో కలిసి ఎక్కడికక్కడ ధర్నాలు ,రాస్తారోకోలు నిర్వహిస్తామని డిమాండ్ చేశారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లాంటి పథకాలను కొనసాగించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి సరిత,, సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం,మాజీ జడ్పీ కో ఆప్షన్ నెంబర్ చాంద్ పాష

# ఆరెపల్లి ఇస్కాన్ ఆలయంలో వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**– ప్రత్యేక హోమాలు, పూర్ణాహుతిలో పాల్గొన్న అల్లాడి రమేష్, డాక్టర్ మనోహర్**

**– భగవద్గీత సందేశాలు నేటి సమాజానికి మార్గదర్శకం: అల్లాడి రమేష్**

వేములవాడ అర్బన్ మండలం / సెప్టెంబర్ 04 ప్రజాదివాస్



ఆరెపల్లిలోని శ్రీకృష్ణ చైతన్య మఠం (ఇస్కాన్ టెంపుల్) లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడగా, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర నాయకులు, సెస్ మాజీ చైర్మన్ అల్లాడి రమేష్ మరియు ప్రముఖ వైద్యులు డాక్టర్ కె. మనోహర్ హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య నిర్వహించిన ప్రత్యేక హోమంలో పాల్గొని పూర్ణాహుతి సమర్పించారు. అనంతరం తీర్థప్రసాదాలను స్వీకరించి భక్తులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అల్లాడి రమేష్ మాట్లాడుతూ, ధర్మ స్థాపన కోసం అవతరించిన శ్రీకృష్ణ భగవానుడి జన్మాష్టమి వేడుకలను జరుపుకోవడం గొప్ప భాగ్యమన్నారు. భగవద్గీతలో శ్రీకృష్ణుడు బోధించిన కర్మయోగం, ధర్మమార్గం, నైతిక విలువలు నేటి సమాజానికి మార్గదర్శకాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి, సేవాభావాలతో సన్మార్గంలో నడుస్తూ సమాజ శ్రేయస్సుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంత వాతావరణంలో వేడుకలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె. మనోహర్, గజవాడ గణేష్, కముటాల వేణు, రాజు, మదిశేటి కృపాల్, మల్యాల మహేందర్ తదితరులు పాల్గొనగా, పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై శ్రీకృష్ణుని ఆశీస్సులు పొందారు.

# వ్యవసాయ కుటుంబం నుంచి విరిసిన విద్యా కుసుమం ....గజ్జెల హరీష్

**– వైద్య విద్యా మొదటి విడతలోనే చలిమెడ ఆనందరావు ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ( సి ఏ ఐ ఎం ఎస్) కరీంనగర్ లో ఎంబీబీఎస్ సీటు హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు.**

వీర్నపల్లి సెప్టెంబర్ 4 ప్రజా దివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామానికి చెందిన గజ్జెల శ్రీనివాస్ – భారతి దంపతులకు ముగ్గురు కుమారులు. వారి పెద్ద కుమారుడైన హరీష్ నేడు వెలువడిన నీట్ పరీక్ష ఫలితాల్లో మొదటి విడతలోనే ఎంబీబీఎస్ లో సీటు పొందాడు. శ్రీనివాస్ – భారతి దంపతులు వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నారు. తాము నిరక్షరాస్యులు అయినప్పటికీ తమ కుమారులను ఉన్నతంగా చదివించాలని ఆశతో ఎంతో శ్రమించి ఆరుగాలం కష్టపడి వ్యవసాయం చేసి చదివించారు. హరీష్ ప్రాథమిక విద్య మొదటి రెండవ తరగతి గర్జనపల్లి ప్రాథమిక పాఠశాలలో,మూడు, నాల్గోవ తరగతి ఎంపీపీఎస్ గర్జనపల్లి తండా పాఠశాలలో, ఐదవ తరగతి,ఆరవ తరగతి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల హుస్నాబాద్ లో, ఏడు నుంచి పదవ తరగతి వరకు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల బోయిన్ పల్లిలో చదివి పదవ తరగతిలో 10 గ్రేడ్ సాధించాడు. తదనంతరం ఇంటర్మీడియట్ జూజు అల్గునూర్ కరీంనగర్ లో విద్యనభ్యసించి 826 మార్కులతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచాడు. ఎలాగైనా డాక్టర్ కావాలనే సంకల్పంతో ఇటు లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకుంటూ మరియు అమ్మనాన్నతో పాటు ఇంటి వద్ద ఉన్నప్పుడు వ్యవసాయ పనుల్లో కూడా తోడు ఉండే వాడు. అమ్మానాన్నలు పడిన కష్టాన్ని వృథా చేయొద్దని వారి యొక్క కలల్ని నిజం చేయాలని హరీష్ కష్టపడి చదివి నీట్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి కరీంనగర్ లోని చలిమెడ



ఆనందరావు ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (సి ఏ ఐ ఎం ఎస్) లో ఎంబీబీఎస్ సీటు పొందాడు.

ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ అమ్మానాన్నల కష్టానికి నా విజయం అంకితం అని బాబాసాహెబ్ అంబేడ్కర్ గారి స్ఫూర్తి తో చదువుకొని ఇవాళ్ళ నేను ఎంబీబీఎస్ సాధించాను అని అన్నాడు. వారి స్ఫూర్తితో మారుమూల గ్రామాల ప్రజలకు, పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తాను అని అన్నారు.

# రాజన్న ఆలయంలో అగ్నిమాపక మాక్ డ్రిల్

వేములవాడ / సెప్టెంబర్ 04 ప్రజాదివాస్



వేములవాడ స్థానిక శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం అగ్ని ప్రమాదాల నివారణపై ప్రత్యేక మాక్ డ్రిల్ నిర్వహించారు. భీమేశ్వర స్వామి వసతి గృహం వద్ద డీఈ రామ్ కిషన్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, హోంగార్డులు, ఎస్పీఎఫ్, నిత్యాన్నదాన సత్రం, లడ్డూ తయారీ కేంద్రం ఉద్యోగులు పాల్గొన్నారు. మంటలను ఎలా అదుపు చేయాలో చూపించారు. ప్రమాద సమయంలో ఆందోళన చెందకుండా భక్తులను సురక్షితంగా బయటకు పంపాలని, వెంటనే విద్యుత్, గ్యాస్ సరఫరా నిలిపివేయాలని సూచించారు. సరైన సమయంలో అగ్నిమాపక పరికరాలు ('పాస్' పద్ధతిలో) ఎలా వాడాలో వివరించారు. దట్టమైన పొగ ఉన్నప్పుడు తడి గుడ్డ అడ్డుపెట్టుకుని నేలపై పాకుతూ బయటకు రావాలని తెలుపుతూ, ప్రమాద సమయంలో వెంటనే 101 లేదా 112 సంఖ్యలకు సమాచారం అందించాలని పీఆర్వో పెరిక శ్రీనివాస్ తెలిపారు.

# సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రిలో గుర్తుతెలియని వ్యక్తి మృతి

రాజన్న సిరిసిల్ల జిల్లా / సెప్టెంబర్ 04 ప్రజాదివాస్

సిరిసిల్ల స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఓ గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు పట్టణ పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం... తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న సదరు వ్యక్తిని గత నెల 26న సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా, చికిత్స పొందుతూ కన్నుమూశాడు. ఆసుపత్రిలో చేరే సమయంలో తన పేరు బాలరాజు అని, వయస్సు సుమారు 60 ఏళ్లు ఉంటుందని చెప్పినప్పటికీ ఆయన కుటుంబ సభ్యులు లేదా చిరునామాకు సంబంధించిన వివరాలేవీ లభ్యం కాలేదు. మృతుడిని గుర్తుపట్టినవారు లేదా ఆచూకీ తెలిసినవారు వెంటనే సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని పోలీసులు కోరారు.



# శ్రీ సరస్వతీ శుభోదయం స్కూల్‌లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**ఉట్టికొట్టడం, సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేసిన విద్యార్థులు**

తంగళ్లపల్లి మండలం / సెప్టెంబర్ 04 ప్రజాదివాస్



తంగళ్లపల్లి మండలంలోని శ్రీ సరస్వతీ శుభోదయం ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఈరోజు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో ఆకట్టుకుని పండుగ వాతావరణాన్ని సృష్టించారు. పాఠశాల కరస్పాండెంట్ ఎం. శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మాష్టమిని గోకులాష్టమి, ఉట్లపండుగ అని కూడా పిలుస్తారని తెలిపారు. శ్రీకృష్ణుడు శ్రావణమాసంలోని అష్టమి తిథి, రోహిణి నక్షత్రంలో జన్మించారని, పాలు, వెన్నకు ఎంతో ప్రాధాన్యం ఇచ్చేవారని వివరించారు. శ్రీకృష్ణుడు గోపాలుడిగా పశువులను కాపాడుతూ స్నేహితులతో కలిసి ఆటపాటల్లో పాల్గొనేవాడని, దుష్టశక్తులను సంహరించి ధర్మాన్ని స్థాపించాడని పేర్కొన్నారు. అలాగే కురుక్షేత్ర యుద్ధంలో అర్జునునికి భగవద్గీతను బోధించి ప్రపంచానికి మార్గదర్శకుడిగా నిలిచాడని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించడంతో పాటు పలు సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. విద్యార్థులు భక్తి గీతాలు, నృత్యాలతో ప్రేక్షకులను అలరించారు. శ్రీకృష్ణ జన్మాష్టమి ద్వారా భక్తి, అంకితభావం, ప్రేమ, సంతోషం, చెడుపై మంచి విజయం సాధించడం వంటి విలువలను నేర్చుకోవాలని శ్రీనివాస్ యాదవ్ సూచించారు.

# సిరిసిల్లలో 5వ రోజుకు చేరిన కాటన్ చీరల కార్మికుల సమ్మె

**- కూలీ పెంచాల్సిందే.. యజమానుల వైఖరిపై కార్మికులు, ఆసాముల నిరసన**
**- డిమాండ్లు తీర్చకుంటే ధర్నాలు ఉధృతం చేస్తాం: సీఐటీయూ హెచ్చరిక**
**- కాటన్ చీరల కార్మికుల సమ్మె: స్పందించని యజమానులు.. కలెక్టర్ జోక్యం చేసుకోవాలని డిమాండ్**

రాజన్న సిరిసిల్ల జిల్లా / సెప్టెంబర్ 04 ప్రజాదివాస్




సిరిసిల్లలో కాటన్ చీరల ఉత్పత్తి కార్మికులు, ఆసాములు చేపట్టిన సమ్మె ఐదో రోజుకు చేరుకుంది. నెహ్రూ నగర్‌లోని అంబా భవాని ఫంక్షన్ హాల్ వద్ద ఏర్పాటు చేసిన సమ్మె శిబిరం వద్ద తమ కూలీ పెంపు డిమాండ్‌పై యజమానుల వైఖరిని నిరసిస్తూ కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోడం రమణ మాట్లాడుతూ, కాటన్ చీరల ఉత్పత్తికి సంబంధించిన పాత ఒప్పంద గడువు ముగిసి రెండు సంవత్సరాలు దాటినా యజమానులు కూలీ పెంచకుండా శ్రమదోపిడీకి పాల్పడుతున్నారని మండిపడ్డారు. నాలుగు రోజులుగా సమ్మె చేస్తున్నా యజమానులు స్పందించకపోవడం సరికాదన్నారు. వెంటనే చర్చలు జరిపి చీరకు కార్మికులకు వంద రూపాయలు, ఆసాములకు నూట యాభై రూపాయల చొప్పున కూలీ పెంచాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో యజమానుల ఇళ్ల ముందు ధర్నాలు చేపట్టి సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ విషయంలో జౌళి శాఖ, కార్మిక శాఖ అధికారులు మరియు జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓడ్నాల వీరేశం, వెల్దండి మోహన్, వేముల చిరంజీవి, బొద్దుల లక్ష్మణ్, సామల నారాయణ, పులి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుల పై కేసు నమోదు...

ఎల్లారెడ్డిపేట మండలం / సెప్టెంబర్ 04 ప్రజాదివాస్



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పిండ ప్రధానం చేసిన పలువురు బిఆర్ఎస్ నాయకులు పై కేసు నమోదు చేసినట్లు ఎల్లారెడ్డిపేట ఎస్సై ఎన్. రమేష్ తెలిపినారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నెలరోజుల ( సెప్టెంబర్ 01 వ తేదీ నుండి 30వ తేదీ వరకు) పాటు పోలీస్ అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తారోకలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని మరియు నిబంధనలకు విరుద్ధంగా డీజే వినియోగించరాదని తెలిపారు. కావున ప్రజలు పోలీస్ వారికి సహకరించాలని ఎస్సై కోరారు.

# శ్రావణ నాలుగో శుక్రవారం సందర్భంగా మహాలక్ష్మి ఆలయంలో వైభవంగా పూజలు

**- మహాభిషేకం, విశేష హోమం, 108 కమలాలతో అర్చన**
**- సూర్యాస్తమయ వేళ 'ఛాయానక్త పూజ'లో పాల్గొన్న భక్తులు**

వేములవాడ / సెప్టెంబర్ 4 ప్రజాదివాస్

దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అనుబంధ శ్రీ మహాలక్ష్మి ఆలయంలో శ్రావణ మాసం నాలుగో శుక్రవారం సందర్భంగా విశేష పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. వేదమంత్రోచ్చారణల మధ్య బ్రాహ్మీ ముహూర్తంలో అమ్మవారికి మంగళస్నానం, అభ్యంగన స్నానంతో పాటు ఘనంగా మహాభిషేకం నిర్వహించారు. ఉదయం 8 గంటల నుంచి లోకకల్యాణం, ప్రజల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాల కోసం ప్రత్యేక హోమ కార్యక్రమం నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు. అనంతరం సువాసినుల ఆధ్వర్యంలో సామూహిక లక్ష్మీ సహస్రనామ కుంకుమార్చనలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఈ సందర్భంగా ఓ మహిళా భక్తురాలు 108 కమలాలను సమర్పించి అమ్మవారికి అష్టోత్తర శతనామాలతో విశేష అర్చన నిర్వహించారు.

**మంగళ వాయిద్యాలతో ఊరేగింపు**

సాయంత్రం 4 గంటలకు శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ప్రధాన ఆలయం నుంచి అర్చకులు, వేద పండితులు మంగళ వాయిద్యాలు, మేళతాళాల నడుమ సంప్రదాయబద్ధంగా ఊరేగింపుగా మహాలక్ష్మి ఆలయానికి చేరుకున్నారు. అక్కడ అమ్మవారికి షోడశోపచార పూజలు, విశేష కుంకుమార్చనలు నిర్వహించారు. శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని శ్రీ రాజరాజేశ్వరీ దేవికి ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం 64 ఉపచారాలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు అర్చకులు తెలిపారు.

**'ఛాయానక్త పూజ'కు విశేష ప్రాధాన్యం**

శ్రావణ శుక్రవారం సూర్యాస్తమయ వేళ నిర్వహించే 'ఛాయానక్త పూజ'కు శాస్త్రాలలో విశేష ప్రాధాన్యం ఉందని పండితులు పేర్కొన్నారు. ఈ పూజలో పాల్గొనడం ద్వారా దారిద్ర్య నివారణ, ఆర్థికాభివృద్ధి, సంతాన సౌభాగ్యం, వంశాభివృద్ధి కలుగుతాయని వివరించారు.



**భారీగా తరలివచ్చిన మహిళా భక్తులు**

ఆలయానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన మహిళా భక్తులు అమ్మవారిని దర్శించుకుని చీర, సారె, ఒడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. లక్ష్మీ స్తోత్రాలు పఠిస్తూ పరస్పరం పసుపు, కుంకుమలు, వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఏఈవో జయకుమారి, ఆలయ పర్యవేక్షకులు పూజిత, వెంకటలక్ష్మి, వేద పండితులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేసినట్లు దేవస్థాన పీఆర్వో పెరిక శ్రీనివాస్ తెలిపారు.

# రైతుల కోసం పాదయాత్ర చేస్తాను... సెప్టెంబర్ 14 డెడ్‌లైన్: కేటీఆర్ కీలక ప్రకటన

హైదరాబాద్ / సెప్టెంబర్ 04 ప్రజాదివాస్

తెలంగాణ రైతన్నల పంటలను కాపాడేందుకు మరోసారి పోరాటానికి సిద్ధమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ కింద రైతుల పంటలు ఎండిపోతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం నీటిని విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. 2003లో కేసీఆర్ నీళ్ల కోసం కోదాడ నుంచి హాలియా వరకు పాదయాత్ర చేశారని... ఆ స్ఫూర్తితో మరో ఉద్యమానికి సిద్ధమవుతున్నామని చెప్పారు. సెప్టెంబర్ 14లోపు ఎడమ కాలువకు నీటిని ఎప్పుడు, ఎంత మేరకు విడుదల చేస్తారో స్పష్టమైన షెడ్యూల్ ప్రకటించాలని ప్రభుత్వానికి అల్టిమేటం ఇచ్చారు. గడువులోగా స్పందించకపోతే వేలాది మంది రైతులతో కలిసి కోదాడ నుంచి హాలియా వరకు స్వయంగా పాదయాత్ర చేపడతానని ప్రకటించారు. బీఆర్ఎస్ పార్టీ మిర్యాలగూడలో నిర్వహించిన రైతు మహాధర్నా కార్యక్రమానికి కేటీఆర్ హాజరై మాట్లాడారు. నాగార్జున సాగర్‌లో ప్రస్తుతం 180 టీఎంసీల నీరు ఉన్నప్పటికీ ఎడమ కాలువ రైతులకు చుక్క నీరు ఇవ్వకపోవడం దారుణమన్నారు. నీళ్లు లేక కాదు, రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు.



ఈ సీజన్‌లో నీటిని విడుదల చేసే అవకాశం పూర్తిగా ఉన్నప్పటికీ ప్రభుత్వం కావాలనే నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపణలు చేశారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ వ్యవసాయ రంగం దేశానికే ఆదర్శంగా నిలిచిందని కేటీఆర్ అన్నారు. తెలంగాణ అన్నపూర్ణగా, ధాన్య భాండాగారంగా మారిందని అన్నారు. ముఖ్యంగా ఉమ్మడి నల్గొండ జిల్లా వరి ఉత్పత్తిలో అగ్రస్థానంలో నిలిచిందని, తెలంగాణ రైస్‌బౌల్‌గా పేరుగాంచిన మిర్యాలగూడ పచ్చని మాగాణాలతో కళకళలాడిందని తెలిపారు. కానీ నేడు అదే ప్రాంతంలో రైతులు తమ పంటలకు నీళ్లు కావాలని ధర్నాలు చేయాల్సిన పరిస్థితి రావడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. మిర్యాలగూడ మాత్రమే కాకుండా హుజూర్‌నగర్, నాగార్జునసాగర్, కోదాడ, సూర్యాపేట, నల్లగొండ, నకిరేకల్ సహా సాగర్ ఎడమ కాలువ కింద ఉన్న రైతాంగం తీవ్ర ఆందోళనలో ఉందని అన్నారు. ఎన్నికలకు ముందు రైతు డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ అనేక హామీలు ఇచ్చిందని... అయితే అధికారంలోకి వచ్చి ఇప్పుడు వాటిని విస్మరించిందని కేటీఆర్ ఆరోపించారు. అడ్డగోలుగా హామీలు ఇచ్చి రైతులను మభ్యపెట్టారని మండిపడ్డారు. రైతులు కాంగ్రెస్‌ను నమ్మి ఓటేస్తే నేడు మోసపోయామని భావించే పరిస్థితి వచ్చిందని అన్నారు. రైతులకు ఇచ్చిన హామీలు ఎంతవరకు అమలయ్యాయో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సాగర్ ఎడమ కాలువ రైతుల సమస్య కోసం 2003లో కేసీఆర్... కోదాడ నుంచి హాలియా వరకు పాదయాత్ర చేసి అప్పటి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారని కేటీఆర్ చెప్పారు. అదే పోరాట స్ఫూర్తితో ఇప్పుడు మరోసారి రైతుల కోసం పాదయాత్రకు సిద్ధమవుతున్నట్లు ప్రకటించారు. "సెప్టెంబర్ 14లోపు ఎడమ కాలువకు నీటిని ఎప్పుడు విడుదల చేస్తారు? ఎన్ని తడులకు నీళ్లు ఇస్తారు? ఎంత మేరకు నీరు అందిస్తారు? అనే విషయాలపై స్పష్టమైన షెడ్యూల్ ప్రకటించాలి. లేకుంటే వేలాది మంది రైతులతో కలిసి కోదాడ నుంచి హాలియా వరకు నేనే స్వయంగా పాదయాత్ర చేస్తా" అని కేటీఆర్ పేర్కొన్నారు.

# రేవంత్ సర్కార్ వైఫల్యాలపై చందుర్తిలో బీఆర్ఎస్ పోరుబాట

**- హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైంది: చల్మెడ లక్ష్మీనరసింహారావు**
**- చార్వాక ఫౌండేషన్ స్థలంలో సబ్‌స్టేషన్ ఏర్పాటు ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించిన బీఆర్ఎస్ నేత**
**- వృద్ధులు, వికలాంగులు, మహిళల సదస్సులో వంటావార్పు కార్యక్రమం**

చందుర్తి మండలం / సెప్టెంబర్ 4 ప్రజదివాస్

కాంగ్రెస్ ప్రభుత్వం పాలనపై దృష్టి పెట్టకుండా ప్రతిపక్షాలపై విమర్శలు చేయడానికే పరిమితమైందని బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు విమర్శించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వృద్ధులు, వికలాంగులు, మహిళల సదస్సులో ఆయన పాల్గొని వంటావార్పు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చార్వాక వృద్ధుల ఫౌండేషన్‌కు చెందిన స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్న విషయాన్ని బాధితులు చల్మెడ దృష్టికి తీసుకువచ్చారు. ఫౌండేషన్‌కు చెందిన స్థలంలో సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయడాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకిస్తూ, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దీనిపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సదస్సులో పాల్గొన్న మహిళలు తమ పెన్షన్లు నిలిపివేయడంతో ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించగా, దళితుల భూములను కబ్జా చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని పలువురు సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం చల్మెడ లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలు కాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే తన హామీలను అమలు చేసి ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గ ప్రజలకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. ఈ సదస్సుకు 800 మందికి




పైగా హాజరయ్యారని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం సందర్భంగా పలువురు యువకులు, మహిళలు బీఆర్ఎస్ పార్టీలో చేరగా, చల్మెడ వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయానికి కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్ దగా పాలనపై బీఆర్ఎస్ నిరసన..

- పరకాల అంబేద్కర్ సెంటర్లో వంటావార్పు..
- రోడ్డుపైనే మహిళలతో భోజనం చేసిన చల్లా..
- హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం..
- మహిళలు, వృద్ధులు, విద్యార్థులకు తీరని అన్యాయం.
-చల్లా ధర్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యే.

ప్రజాదివాస్
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి విమర్శించారు. 1000 రోజుల కాంగ్రెస్ దగా పాలనకు నిరసనగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పరకాల అంబేద్కర్ సెంటర్లో నిర్వహించిన వంటావార్పు కార్యక్రమానికి మహిళలు, వృద్ధులు స్వచ్ఛందంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. రోడ్డుపైనే పొయ్యిలు వెలిగించి వంటలు చేసి మహిళలతో కలిసి మాజీ ఎమ్మెల్యే భోజనం చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ఒక్కొక్కటిగా ప్రజలకు దూరం చేస్తున్నారని మండిపడ్డారు. కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాల కింద ఇస్తామన్న తులం బంగారం ఎక్కడుందని ప్రశ్నించారు. పేద కుటుంబాల్లో ఆడపిల్లల వివాహాలకు అండగా నిలిచిన ఈ పథకాలను నిర్వీర్యం చేసేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. మహిళలకు నెలకు రూ. 2,500 ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఇప్పటికీ ఆ హామీని అమలు చేయలేదన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించామని గొప్పలు చెప్పుకుంటూ.. మరోవైపు పురుషులపై చార్జీల భారం పెంచి కుటుంబాల్లోనే పంచాయతీలు పెట్టే పరిస్థితి తీసుకొచ్చారని చల్లా ధర్మారెడ్డి విమర్శించారు. మహిళల రక్షణకు పటిష్టమైన భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం.. ఆ హామీని కూడా పట్టించుకోవడం లేదన్నారు. మహిళా సంఘాలకు పక్కా భవనాలు నిర్మిస్తామని చెప్పి ఆ హామీని పక్కన పెట్టారని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో మహిళా సంఘాలకు నిర్మించిన భవనాలే నేటికీ కనిపిస్తున్నాయని, మహిళా సంఘాల సభ్యులను అడిగితే ఎవరు వారి కోసం పనిచేశారో చెబుతారని అన్నారు. మహిళా కమిషన్‌ను బలోపేతం చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం.. మహిళల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టకుండా కమీషన్ల వసూళ్లకే ప్రాధాన్యత ఇస్తోందని చల్లా ధర్మారెడ్డి ఘాటుగా విమర్శించారు. కేసీఆర్ కిట్‌ను మాయం చేసి



గర్భిణీలు, బాలింతలకు అందాల్సిన భరోసాను దూరం చేశారని, మహిళలకు రూ. 2,500 ఇవ్వకుండా మోసం చేశారని ఆరోపించారు. విద్యార్థినులకు ఇస్తామన్న స్కూటీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. వృద్ధులకు కేసీఆర్ ప్రభుత్వం అందించిన పెన్షన్లే తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా చేసిందేముందని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలని చల్లా ధర్మారెడ్డి డిమాండ్ చేశారు. మహిళలు, వృద్ధులు, విద్యార్థులు, పేదల సంక్షేమాన్ని విస్మరిస్తే ప్రజల నుంచి తీవ్ర ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వానికి గుర్తుచేస్తూ.. ప్రజల పక్షాన బీఆర్ఎస్ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని చల్లా ధర్మారెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# స్టేట్ బెస్ట్ టీచర్స్ 123 మంది.. అవార్డుల జాబితా విడుదల

- ప్రకటించిన రాష్ట్ర విద్యాశాఖ
- సెప్టెంబర్ 5న కొడంగల్‌లో అవార్డుల ప్రదానం
- ఎం.విజయ లక్ష్మి (ప్రిన్సిపాల్ జీజేసీ చందుర్తి, రాజన్న సిరిసిల్ల) ఎంపిక




హైదరాబాద్ / సెప్టెంబర్ 04 ప్రజాదివాస్
టీచర్స్ డే సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం 2026 సంవత్సరానికి గాను రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల జాబితాను ప్రకటించింది. స్కూల్ ఎడ్యుకేషన్, ఇంటర్, కాలేజీ, టెక్నికల్ విద్యాశాఖలు, యూనివర్సిటీల నుంచి మొత్తం 123 మంది టీచర్లను ఎంపిక చేశారు. గురువారం విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో స్కూల్ ఎడ్యుకేషన్లో మొత్తం 52 మంది ఉండగా, వారిలో జీహెచ్ఎంలు 10 మంది, స్కూల్ అసిస్టెంట్లు 16, ఎస్జీటీలు 17, టీజీటీ/పీఈటీ, సీఆర్టీ, పీజీటీ, ప్రిన్సిపాల్స్ మరో 9 మంది ఉన్నారు. ఇంటర్ విద్యలో మొత్తం 10 మంది ఉండగా వారిలో నలుగురు ప్రిన్సిపాళ్లు, ఏడుగురు జూనియర్ లెక్చరర్స్ ఉన్నారు. టెక్నికల్ ఎడ్యుకేషన్ లో ముగ్గురు, అఫిలియేటెడ్ కాలేజీల్లో 29 మంది డీఎల్స్, పీడీ, లైబ్రేరియన్ ఉన్నారు. మరోపక్క18 యూనివర్సిటీల నుంచి 28 మందిని బెస్ట్ టీచర్స్ అవార్డుల కోసం ఎంపిక చేశారు. దీంట్లో అగ్రికల్చర్ వర్సిటీ నుంచి ఐదుగురు, ఓయూ నుంచి నలుగురు, జేఎన్టీయూ నుంచి ఇద్దరు ఉండగా, మిగిలిన వర్సిటీల నుంచి ఒక్కొక్కరు ఉన్నారు. వీరందరికీ శనివారం జరిగే టీచర్స్ డే వేడుకల్లో అవార్డులను అందించనున్నారు.

**హెచ్ఎంలు, ప్రిన్సిపాల్స్ వీరే..**

రాష్ట్రస్థాయి ఉత్తమ టీచర్స్ అవార్డుల జాబితాలో జీహెచ్ఎంలుగా ఎంపికైన వారిలో బురుగు నీరజ (జీహెచ్ఎం, జీహెచ్ఎస్ బాబు క్యాంప్, భద్రాద్రి), వి. మాలతి (జీహెచ్ఎం, జెడ్పీహెచ్ఎస్ మాధాపూర్, యాదాద్రి), కొల్లూరి వెంకటమ్మ (జీహెచ్ఎం, జెడ్పీహెచ్ఎస్ ఫతేపూర్, మహబూబ్ నగర్), ఎస్. భాగ్యలక్ష్మి (జీహెచ్ఎం, జెడ్పీహెచ్ఎస్ పెద్దకడుమూరు, నారాయణపేట), ఎండీ సలీం షరీఫ్ (జీహెచ్ఎం, పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్ కోదాడ, సూర్యాపేట), సురభి దేవేందర్ రావు (జీహెచ్ఎం, జెడ్పీహెచ్ఎస్ చుక్కాపూర్, కామారెడ్డి), గుండా రాజన్న (జీహెచ్ఎం, జెడ్పీహెచ్ఎస్ కిష్టాపూర్, మంచిర్యాల), సి. దశరథ్ (జీహెచ్ఎం, జెడ్పీహెచ్ఎస్ తొగర్‌పల్లి, సంగారెడ్డి), కొమ్మవరపు కృష్ణయ్య (జీహెచ్ఎం, జెడ్పీహెచ్ఎస్ దట్ల, మహబూబాబాద్), వి. నిరంజన్ (జీహెచ్ఎం, జెడ్పీహెచ్ఎస్ అంబట్‌పల్లి, నాగర్‌కర్నూల్) ఉన్నారు. అలాగే ప్రిన్సిపాల్ హోదాలో ఎంపికైన వారిలో టీ. శ్రీనివాస్ (ప్రిన్సిపాల్, నిజామాబాద్ డైట్) ఎం. గోవింద రాజులు (ప్రిన్సిపాల్, సీటీఈ, మహబూబ్ నగర్), శివరామకృష్ణ (ప్రిన్సిపాల్, జీజేసీ మల్యాల, జగిత్యాల), ఎం.విజయ లక్ష్మి (ప్రిన్సిపాల్ జీజేసీ చందుర్తి, రాజన్న సిరిసిల్ల), మోహన్ రావు (ప్రిన్సిపాల్, జీజేసీ నాంపల్లి, నల్గొండ), టీ శ్రీనివాస్ రావు (ప్రిన్సిపాల్, జీజేసీతాడ్వాయి, కామారెడ్డి) ఉన్నారు.

**కొడంగల్లో టీచర్స్ డే..**

టీచర్స్ డే అధికారిక వేడుకలు తొలిసారిగా హైదరాబాద్ జిల్లా దాటి ఇతర జిల్లాల్లో నిర్వహించనున్నారు. ఈ నెల 5న వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో జరపాలని నిర్ణయించారు. అక్కడి సర్కారు జూనియర్ కాలేజీలో ఉదయం 9గంటలకు అవార్డులను అందించనున్నారు. తన సొంత నియోజకవర్గంలో జరిగే ఈ వేడుకులకు సీఎం రేవంత్ రెడ్డి చీఫ్ గెస్టుగా హాజరుకానున్నారు.

# ఎల్‌నినో ప్రభావం ముందే తెలిసినా రైతులను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వాలు

- బీఆర్ఎస్-కాంగ్రెస్ కలిసి రైతుల నోట్లో మట్టి కొట్టాయి బీజేపీ
- రైతును మోసం చేసిన బీఆర్ఎస్--కాంగ్రెస్‌లను నిలదీస్తాశీ
- రైతుకు న్యాయం జరిగే వరకు బీజేపీ పోరాటం ఆగదు!
- బీజేపీ జిల్లా నాయకులు గురిజాల శ్రీరామ్ రెడ్డి

ప్రజాదివాస్
ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితులు మారి, వర్షాభావం, పంటలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు ముందుగానే హెచ్చరించినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించిందని బీజేపీ నాయకులు మండిపడ్డారు. రైతులను ఆదుకుంటామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 2 లక్షల రుణమాఫీని పూర్తిస్థాయిలో అమలు చేయకుండా, రైతు భరోసాను మూడు విడతల్లో



ఎగవేస్తూ, సన్న వడ్లకు ప్రకటించిన బోనస్‌ను సకాలంలో అందించకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. బీఆర్ఎస్ మోసం చేసింది కాంగ్రెస్ కూడా అదే బాటలో! రైతుల సమస్యలను పట్టించుకోకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని, ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే విధానాన్ని కొనసాగిస్తోందని నాయకులు అన్నారు. పార్టీలు మారాయి ప్రభుత్వాలు మారాయి కానీ రైతుల కష్టాలు మాత్రం మారలేదు! రైతు పంట పండించడానికి అప్పులు చేస్తుంటే, పండించిన పంటకు గిట్టుబాటు ధర కోసం ఆందోళన చెందుతున్నాడని అన్నారు. రుణమాఫీ, రైతు భరోసా, సన్న వడ్ల బోనస్ వంటి హామీల విషయంలో ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ చేసిన మోసాన్ని కాంగ్రెస్ కొనసాగిస్తోంది. రైతుల కష్టాలను రాజకీయ లెక్కల్లో చూడటం మానుకోవాలి. హామీలు కాదు రైతుకు చేతల్లో సహాయం కావాలి!" అని బీజేపీ నాయకులు స్పష్టం చేశారు. రైతులకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని, రూ. 2 లక్షల రుణమాఫీని పూర్తిగా అమలు చేయాలని, పెండింగ్ రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని, సన్న వడ్ల బోనస్‌ను అర్హులైన రైతులందరికీ అందించాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం బీజేపీ నిరంతరం పోరాడుతుందని, ప్రభుత్వం స్పందించకపోతే రైతుల తరఫున పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు గురిజాల శ్రీరామ్ రెడ్డి, దామెర మండల అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి సూర చందర్, జిల్లా నాయకులు పిట్టల రమేష్, మండల ఉపాధ్యక్షులు దామసాని మనోజ్ రెడ్డి, లాదెళ్ల బూత్ అధ్యక్షులు అన్నబోయిన రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ

మండలంలో వంటావార్పు



ముస్తాబాద్/ సెప్టెంబర్ 4 ప్రజా దివాస
బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల శాసనసభ్యులు కేటీఆర్ ఆదేశాల మేరకు ముస్తాబాద్ మండల కేంద్రంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బొంపల్లి సురేందర్రావు ఆధ్వర్యంలో మహిళలతో కలిసి వంట వార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ420 హామీలు ఇచ్చి అనేక అబద్దాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు అనేక అబద్దాల మాటలు చెప్పి గద్దెనెక్కి మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం చాలా దురదృష్టకరమని అన్నారు. మహిళలకు 2500 రూపాయలను ఇస్తానని, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లకు 1, 00016 రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తానని, ఒంటరి మహిళలకు 4000లు, వికలాంగులకు 6000 పెన్షన్లను ఇస్తానని ఇంటర్మీడియట్ విద్యార్థులతోపాటు హైయర్ చదువులు చదువుకున్న అమ్మాయిలకు స్కూటీలు ఇస్తానని, మాట ఇచ్చి ఇవ్వకపోవడం సిగ్గుచేటు అన్నారు. మహిళలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలుపరచాలని లేని ఎడల బిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం మహిళలతో కలిసి ఎక్కడికక్కడ ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తామని డిమాండ్ చేశారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లాంటి పథకాలను కొనసాగించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల మహిళా బాల లక్ష్మి సువర్ణ దబ్బెడ రేణుక పలువురు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# శ్రావణ మహాలక్ష్మిగా గాయత్రీ అమ్మవారి అలంకరణ

- పంచాయతీ మహిళా సిబ్బందికి తాంబూలం అందజేసిన ఆశ్రమ నిర్వాహకులు

ప్రజాదివాస్
శ్రీకృష్ణాష్టమి, శ్రావణ మాసం నాలుగో శుక్రవారం సందర్భంగా దమ్మపేట మండల కేంద్రంలోని శ్రీ గాయత్రీ ఆశ్రమంలో గాయత్రీ అమ్మవారిని శ్రావణ మహాలక్ష్మి రూపంలో ప్రత్యేకంగా అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మట్టి గాజులతో అమ్మవారిని సుందరంగా అలంకరించడంతో ఆశ్రమం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. దమ్మపేటతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమ వ్యవస్థాపకులు ప్రేమ్ సుస్థిర గురూజీ, రమణి దంపతులు దమ్మపేట గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న మహిళా సిబ్బందిని ఆశ్రమానికి ప్రత్యేకంగా ఆహ్వానించారు. గాయత్రీ దేవి అమ్మవారి వాయనం, చీర, తాంబూలం, గాజులు అందజేసి ఆశీర్వదించారు. మహిళా సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో ఉండాలని, గాయత్రీ దేవి వారికి ఆయురారోగ్యాలు, సద్బుద్ధి, ప్రశాంతత ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రేమ్ సుస్థిర గురూజీ మాట్లాడుతూ.. జ్ఞానానికి ప్రతీక అయిన గాయత్రీ దేవిని ఐశ్వర్య ప్రదాత మహాలక్ష్మి రూపంలో పూజించడం వల్ల సకల శుభాలు కలుగుతాయని అన్నారు. ప్రతి పండుగను పురస్కరించుకుని ఆశ్రమం ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సమాజ శ్రేయస్సు, పేదరిక నిర్మూలన, మానవతా విలువల పెంపొందింపే లక్ష్యంగా పంచాయతీ మహిళా సిబ్బందిని ప్రత్యేకంగా ఆహ్వానించినట్లు



చెప్పారు. గ్రామ స్వచ్ఛత, పారిశుధ్య పరిరక్షణలో పంచాయతీ సిబ్బంది చేస్తున్న సేవలను ఆయన కొనియాడారు. ప్రజల నుంచి చెత్త సేకరించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, మొక్కలను పెంచడం వంటి కార్యక్రమాలతో గ్రామాభివృద్ధిలో వారు కీలకపాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు. ఆశ్రమానికి సహాయ సహకారాలు అందిస్తున్న సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, కార్యదర్శి, పాలకవర్గ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో ఆశ్రమ సేవకులు, గాయత్రీ పుత్రికలు, భక్తులు పాల్గొన్నారు

# టి వై జె ఎఫ్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా చెల్మెడ అనిల్ కుమార్ నియామకం



ప్రజాదివాస్
సంగారెడ్డి తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టి వై జె ఎఫ్) రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా చెల్మెడ అనిల్ కుమార్ నియమితులయ్యారు. టి వై జె ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు లిడా. తనుగుల జితేందర్ రావులి ఆదేశాల మేరకు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లిషేక్ మెహబూబ్‌లి ఆధ్వర్యంలో చెల్మెడ అనిల్ కుమార్‌ను రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నియమించారు. ఈ సందర్భంగా ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, యువ జర్నలిస్టుల సంక్షేమం కోసం టి వై జె ఎఫ్ మరింత బలోపేతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ఫెడరేషన్ అభివృద్ధికి కృషి చేయాలని చెల్మెడ అనిల్ కుమార్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో టి వై జె ఎఫ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కామగల్ల నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోష్ కుమార్ గుప్తా, పట్టణ ఉపాధ్యక్షులు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాల లీడర్ కొర్వి కృష్ణ స్వామి : నీలం మధు ముదిరాజ్..

- చిట్కుల్లో ఘనంగా శ్రీకృష్ణ స్వామి జయంతి వేడుకలు

ప్రజాదివాస్
ఆ వీరుడు గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు,పాత్రికేయుడు,రచయిత, విద్యావేత్త బహుముఖ ప్రజ్ఞాశీలి..ఆ మహనీయుడి కృషితోనే హైదరాబాద్ మాస్టర్ ప్లాన్..ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం..కలిసికట్టుగా ముందుకు కదిలి బలపడదాం: నీలం మధు ముదిరాజ్..చిట్కుల్ లో ఘనంగా కృష్ణస్వామి జయంతి వేడుకలు..శుక్రవారం కొరవి కృష్ణస్వామి ముదిరాజ్ జయంతి పురస్కరించుకొని చిట్కుల్లోని ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించిన నీలం మధు.హైదరాబాద్ నగర మేయర్ గా పని చేసి ఆయన ముందుచూపుతో చేసిన నగర మాస్టర్ ప్లాన్ చిరస్థాయిగా నిలిచిపోయింది అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగుల ముద్దుబిడ్డ మహానేత కొర్వి కృష్ణస్వామి అని, ఆయన ఒక గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు, రచయిత, పాత్రికేయడు, విద్యావేత్త, బహుముఖ ప్రజ్ఞాశీలి అని ఆయన బహుజనుల పక్షాన ఉండి వారి అభివృద్ధికి ఎంతో కృషి చేశాడన్నారు. ఆ మహానేత ఆశయాలను ఆయన స్ఫూర్తితో మనమంతా కలిసి ముందుకు తీసుకెళ్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# సరస్వతి విద్యానికేతన్‌లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

- విద్యార్థుల కృష్ణ, రాధ వేషధారణలు ఆకట్టుకున్నాయి
- తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమక్షంలో భక్తి భావంతో నిర్వహణ

రాజన్న సిరిసిల్ల జిల్లా / సెప్టెంబర్ 04 ప్రజాదివాస్
సరస్వతి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ఈరోజు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధ మరియు గోపికల వేషధారణలో పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు భక్తి గీతాలు, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించి శ్రీకృష్ణుని లీలలను ప్రతిబింబించారు.






విద్యార్థుల ప్రతిభను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ వేడుకల్లో పాఠశాల కరస్పాండెంట్ కొక్కుల శ్రీనివాస్, ప్రిన్సిపాల్ పూర్ణిమ, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు శ్రీకృష్ణ జన్మాష్టమి ప్రాముఖ్యతను వివరించి, భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు.

# రెవెన్యూ, ఇందిరమ్మ ఇళ్లు, సర్వే రీ సర్వే సమస్యలపై సమగ్ర సమీక్ష

- స్థలం: కలెక్టర్ కార్యాలయం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

ప్రజాదివాస్
భద్రాద్రి కొత్తగూడెం మరియు ఖమ్మం (ఉమ్మడి ఖమ్మం) జిల్లాల పరిధిలో రెవెన్యూ శాఖకు సంబంధించిన వివిధ అంశాలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతి, సర్వే--రీ సర్వే, కేడస్ట్రల్, నాన్ కేడస్ట్రల్ గ్రామాల సమస్యలు, రెవెన్యూ--అటవీ శాఖల మధ్య ఉన్న సరిహద్దు వివాదాలపై గురువారం సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, రెండు జిల్లాల పరిధిలోని వివిధ సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై జిల్లా అధికారులతో సమగ్రంగా సమీక్షించారు. ప్రజలకు సంబంధించిన భూ సమస్యలను పెండింగ్‌లో ఉంచకుండా, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి త్వరితగతిన పరిష్కరించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేసే దిశగా అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని అన్నారు. ఇళ్ల నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి వెంటనే పరిష్కరించాలని, నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా గ్రామాల వారీగా సర్వే--రీ సర్వే ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు కేడస్ట్రల్, నాన్ కేడస్ట్రల్ గ్రామాలకు సంబంధించిన భూ రికార్డులను సమగ్రంగా పరిశీలించాలని మంత్రి సూచించారు. రెవెన్యూ మరియు అటవీ శాఖల మధ్య ఉన్న సరిహద్దు వివాదాలను సంబంధిత అధికారులు పరస్పర సమన్వయంతో పరిశీలించి, వాస్తవ పరిస్థితులను గుర్తించి సమస్యలకు పరిష్కారం చూపాలని తెలిపారు. భూములకు సంబంధించిన సమస్యల కారణంగా సామాన్య ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ, పినపాక నియోజకవర్గ పరిధిలో రెవెన్యూ, అటవీ సరిహద్దులు, సర్వే--రీ సర్వేకు సంబంధించిన సమస్యలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి దృష్టికి తీసుకువచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో భూములకు సంబంధించిన సమస్యల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించి, సంబంధిత సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. పినపాక నియోజకవర్గంలోని కేడస్ట్రల్, నాన్ కేడస్ట్రల్ గ్రామాల్లో సర్వే--రీ సర్వే ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. పేర్కొన్నారు. రెవెన్యూ--అటవీ సరిహద్దులకు సంబంధించి ప్రజలకు స్పష్టత కల్పించడంతో పాటు, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అర్హులైన లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ప్రజల భూ హక్కులు, భూ రికార్డుల విషయంలో



పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని, గ్రామస్థాయిలో ఉన్న సమస్యలను గుర్తించి వాటికి శాశ్వత పరిష్కారం చూపేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సూచించారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో రెవెన్యూ, అటవీ శాఖలకు సంబంధించిన సరిహద్దు సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. సమావేశంలో రెండు జిల్లాల పరిధిలోని రెవెన్యూ సమస్యలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పరిస్థితి, సర్వే--రీ సర్వే పురోగతి, కేడస్ట్రల్, నాన్ కేడస్ట్రల్ గ్రామాల వివరాలు, రెవెన్యూ--అటవీ సరిహద్దు వివాదాలపై అధికారులు సమగ్ర వివరాలను మంత్రికి, ఎమ్మెల్యేలకు వివరించారు. ఆయా సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యేలు కూ నంనేని సాంబశివరావు , జారే ఆదినారాయణ , కోరం కనకయ్య , రామ్‌దాస్ నాయక్ , తెల్లం వెంకట్రావు , మట్టా రఘుమయి , జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పీఓ, జిల్లా ఎస్పీతో పాటు ఖమ్మం జిల్లా మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు ప్రజలే గుణపాఠం చెబుతారు

- ఆరు గ్యారెంటీల పేరుతో వంచించారు.. సంక్షేమాన్ని గాలికొదిలేశారు

దమ్మపేటలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో 'వంటా-వార్పు' నిరసన
ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలకు అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి మెచ్చా నాగేశ్వరరావు, నియోజకవర్గ సభ్యత్వ నమోదు కార్యక్రమ ఇన్‌చార్జి ఉప్పల వెంకటరమణ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ దమ్మపేట మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై శుక్రవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో 'వంటా-వార్పు' కార్యక్రమం నిర్వహించారు. మండల పార్టీ మాజీ అధ్యక్షుడు దొడ్డ రమేశ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ నిరసనలో రోడ్డుపైనే పొయ్యిలు ఏర్పాటు చేసి వంటలు చేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సంక్షేమ పథకాలను గాలికొదిలేశారు: మెచ్చా ఈ సందర్భంగా మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి తదితర సంక్షేమ పథకాలు అమలు చేశామని తెలిపారు. గిరిజనుల దశాబ్దాల కల అయిన పోడు భూములకు పట్టాలు ఇచ్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనన్నారు. కాంగ్రెస్ పాలనలో శాంతిభద్రతలు క్షీణించాయని, మహిళలపై అఘాయిత్యాలు పెరిగాయని ఆరోపించారు. గత ప్రభుత్వం ప్రారంభించిన అభివృద్ధి పనులను కూడా ప్రస్తుత ప్రభుత్వం పూర్తి చేయలేకపోతోందని విమర్శించారు. కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు తీవ్రంగా ఉన్నాయని, ప్రభుత్వం ఏ క్షణంలోనైనా కూలిపోయే పరిస్థితి ఉందని వ్యాఖ్యానించారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. హామీల అమలులో విఫలం: ఉప్పల వెంకటరమణ మాట్లాడుతూ.. వంద రోజుల్లో హామీలను అమలు చేస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని తుంగలో తొక్కిందని విమర్శించారు. వృద్ధులకు రూ.4 వేల పింఛన్ ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అశ్వారావుపేట వృద్ధాశ్రమానికి చెందిన కోటేశ్వరరావుతో మాట్లాడి పెన్షన్ అందుతున్న తీరుపై వివరాలు తెలుసుకున్నారు. రైతుబంధు బకాయిల చెల్లింపులో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని, నిరుద్యోగ భృతి, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి హామీలను అమలు





చేయడం లేదని ఆరోపించారు. కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి విస్మరించారని విమర్శించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రులు ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించిన ఆయన.. దమ్మపేట ప్రాంతంలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 1/70 చట్ట నిబంధనలకు విరుద్ధంగా భూ వ్యవహారాలు జరుగుతున్నాయని, పామాయిల్ ఫ్యాక్టరీల ఏర్పాటుపై ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చడం లేదని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే పామాయిల్ రిఫైనరీ పరిశ్రమ ఏర్పాటు చేస్తామని గతంలో హామీ ఇచ్చిందని, ప్రస్తుత ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు.

12

# ఇంద్రమ్మ ఇంటి స్లాబ్ పనులకు కొబ్బరికాయ కొట్టి శ్రీకారం



ప్రజాదివాస్
తుంపల్లి, సెప్టెంబర్ 4: తుంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో రేషవేణి జ్యోతి, రేషవేణి కుమార్ దంపతుల ఇంద్రమ్మ ఇంటి స్లాబ్ నిర్మాణ పనులకు శుక్రవారం కొబ్బరికాయ కొట్టి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ టేకం ఈశ్వరి, ఉపసర్పంచ్ కొమ్మ మల్లేష్, టేకం కేశవరావు, గ్రామ పెద్దలు, గ్రామ కారోబార్ సాబీర్ తదితరులు హాజరై స్లాబ్ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటి నిర్మాణం త్వరగా పూర్తై కుటుంబానికి సొంత గృహం అందుబాటులోకి రావాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజా దివాస్
తెలుగు దినపత్రిక
05-09-2026

# గుండె బరువెక్కినప్పుడు... జీవితం నేర్పే పాఠం

ప్రజాదివాస్

మనసు మహారవమై, మదిలో గుండెను పిండేసే బాధగా మారినప్పుడు ఆ బాధను ఎవరికి చెప్పుకోవాలో తెలియని క్షణాలు జీవితంలో వస్తాయి. మనసులోని మాటను మనసులోనే దాచుకుంటూ, బయటకు నవ్వుతూ లోపల కన్నీళ్లు పెట్టుకునే మనుషులు ఎందరో. వారి మౌనం వెనుక ఎన్నో ప్రశ్నలు ఉంటాయి... ఎన్నో సమాధానం లేని సంఘర్షణలు ఉంటాయి.జీవితం అంటే ఏమిటి?ఎందుకు ఇన్ని ఆశలు? ఎందుకు ఇన్ని ఆరాటాలు? ఎందుకు ఇన్ని అనుబంధాలు? మనం నిజమని నమ్మింది నిజమేనా? మనతో ఉన్నవారు నిజంగా మనవారేనా? లేక మన భావోద్వేగాలతో ఆడుకుంటున్నారా? అనే సందేహాలు మనసును నిలువనీయవు.మనిషి జీవితంలో అన్నింటికంటే బాధాకరమైనది మోసపోవడం కాదు... నమ్మిన మనిషి చేత మోసపోయామేమో అనే అనుమానంతో జీవించడం. మాటల్లో నిజం ఎంత ఉంది? మౌనంలో అబద్ధం ఎంత దాగి ఉంది? ఎవరు మనస్ఫూర్తిగా మాట్లాడుతున్నారు? ఎవరు నటిస్తున్నారు? అనే ప్రశ్నలకు సమాధానం దొరకనప్పుడు మనిషి తన నీడను కూడా అనుమానించే స్థితికి చేరుకుంటాడు.సమాజ సేవ కోసం జీవితాన్ని అంకితం చేసిన మనుషుల్లోనే కొన్నిసార్లు మంచితనం ఎందుకు కనుమరుగవుతుంది? మానవత్వం కంటే స్వార్థం ఎందుకు పెద్దదవుతుంది? చెడుగా ఆలోచించే దృష్టిని సమాజం ఎందుకు ఎక్కువగా ఆస్వాదిస్తుంది? మంచివాడు మౌనంగా ఉంటే అతని మంచితనం కనిపించదు; కానీ నయవంచన చేసే మనిషి నటించడం తెలిసినవాడు కాబట్టి సులభంగా నమ్మబడతాడు.మంచివాడిని నిరూపించుకోవడానికి జీవితకాలం పడుతుంది...నయవంచకుడికి మాత్రం కొన్ని మధురమైన మాటలు చాలు.అదే మనిషి జీవితంలోని ఒక విచిత్రమైన వ్యథ.మనం ఎంతో ఇష్టపడిన ఒక వ్యక్తి, ఒక బంధం, ఒక ఆశయం, ఒక వస్తువు–దాని నిజమైన స్థితి ఏమిటో తెలుసుకోలేకపోతే మనసులో సందేహం మొదలవుతుంది. అది ప్రేమేనా? మమతేనా? అవసరమా? లేక మనల్ని మనమే మోసం చేసుకుంటున్నామా? అనే ప్రశ్నలు మనసును కలవరపెడతాయి.నమ్మకం ఒకసారి పగిలితే దాని శబ్దం బయటికి వినిపించదు... కానీ దాని ప్రతిధ్వని జీవితాంతం మనసులో వినిపిస్తూనే ఉంటుంది.జీవితాన్ని కొండలా ఊహించుకుని, దాని ముందు అద్దం పెట్టి చూసినప్పుడు మన ప్రతిబింబం చిన్నగానే కనిపిస్తుంది. కానీ అద్దంలో చిన్నగా కనిపించినంత మాత్రాన కొండ చిన్నది కాదు. అలాగే మన కలలు పెద్దవిగా కనిపిస్తున్నాయని అవి అసాధ్యమని కాదు. కలలకు పరిమాణం ఉండదు; వాటిని నిజం చేసే మనసుకు ధైర్యం ఉండాలి.అయితే కలను నిజం చేసుకోవడానికి కేవలం నిర్ణయం సరిపోదు. సరైన సమయంలో సరైన మనుషుల సహకారం, నమ్మకం, ప్రోత్సాహం కూడా అవసరం. మనిషి ఒంటరిగా ఎన్నో దూరాలు నడవగలడు; కానీ కొన్ని ప్రయాణాలకు ఒక ఆత్మీయమైన తోడు అవసరం.మనిషి జీవితం చాలా చిన్నది. కానీ అతను తన చుట్టూ నిర్మించుకున్న పరిధులు చాలా పెద్దవి. ఆ పరిధుల్లోనే ప్రేమను బంధిస్తాడు, అనుబంధాలను కాపాడుకుంటాడు, ఆశలను పెంచుకుంటాడు. ఒక్క చిన్న అపార్థం ఆ గూడును చెదరగొట్టగలదు.గుండె నిండా ప్రేమ ఉన్న గూడు చెదిరిపోతుందేమోననే భయం...గూడు చెదిరిన తర్వాత మిగిలేది ఏమిటనే బాధ...ఈ రెండింటి మధ్యే మనిషి ఎన్నో రాత్రులు నిద్రలేక గడుపుతాడు.కాలం కదులుతూనే ఉంటుంది. మనుషులు మారుతూనే ఉంటారు. కొందరు మన చేతిని పట్టుకుని నడిపిస్తారు; మరికొందరు మన చేతిని వదిలేసి ముందుకు వెళ్లిపోతారు. కొందరు మన విజయాన్ని చూసి సంతోషిస్తారు; మరికొందరు మన పతనాన్ని చూసి నవ్వుతారు. కొందరు మన కన్నీటిని తుడుస్తారు; ఇంకొందరు ఆ కన్నీటికి కారణమవుతారు.అయినా మనిషి తన మంచితనాన్ని వదులుకోకూడదు.ఎందుకంటే ఇతరులు చెడ్డవారిగా మారారని మనం కూడా చెడ్డవారిగా మారాల్సిన అవసరం లేదు. ఎవరో మోసం చేశారని మనం మోసం చేయడం నేర్చుకోవాల్సిన అవసరం లేదు. ఎవరో నమ్మకాన్ని వమ్ము చేశారని మనం నమ్మకాన్ని వదులుకోవాల్సిన అవసరం లేదు.మోసపోవడం కొందరి జీవితంలో ఒక అనుభవం కావచ్చు; మోసం చేయడం మరికొందరి స్వభావం కావచ్చు. కానీ ఆ రెండింటి మధ్య మానవత్వాన్ని కాపాడుకోవడమే నిజమైన విజయం.జీవితం ఒక పద్మవ్యూహం లాంటిది. లోపలికి వెళ్లడం సులభం; బయటికి రావడానికి జ్ఞానం, సహనం, ధైర్యం అవసరం. ప్రతి సమస్యకు వెంటనే సమాధానం దొరకదు. ప్రతి ప్రశ్నకు వెంటనే తీర్పు చెప్పాల్సిన అవసరం కూడా లేదు.కొన్ని నిజాలను కాలమే బయటపెడుతుంది.మనకు అబద్ధం చెప్పినవాడు ఒకరోజు బయటపడవచ్చు;కానీ మనం మనసును కోల్పోతే దాన్ని తిరిగి పొందడం చాలా కష్టం.అందుకే ప్రతి మాటను నమ్మేముందు ఆలోచించాలి. ప్రతి మాటను అనుమానించేముందు కూడా ఆలోచించాలి. ఎందుకంటే అనుమానం ఎక్కువైతే నిజమైన బంధాలు కూడా దూరమవుతాయి; నమ్మకం అంధమైతే మోసానికి తలుపులు తెరుచుకుంటాయి.జీవితంలో నమ్మకం ఉండాలి... కానీ విచక్షణతో.ప్రేమ ఉండాలి... కానీ ఆత్మగౌరవంతో.మంచితనం ఉండాలి... కానీ బలహీనతగా మారకూడదు.సహనం ఉండాలి... కానీ అన్యాయాన్ని భరించే స్థాయికి కాదు.మనసుకు బాధ ఎక్కువైతే కన్నీళ్లు వస్తాయి. కన్నీళ్లకే కన్నీళ్లు వస్తే అవి కాలువలై




పారుతాయి. కానీ ఎంతటి బాధ వచ్చినా మనిషి తనలోని వెలుగును ఆరిపోనివ్వకూడదు.ఈరోజు మనల్ని అర్థం చేసుకోని ప్రపంచం ఉండవచ్చు; రేపు మన విలువను అర్థం చేసుకునే కాలం రావచ్చు.మన కలలు కల్లలుగా మారవచ్చు... కలలుగానే మిగిలిపోవచ్చు... కానీ వాటిని నిజం చేసేందుకు చివరి వరకు ప్రయత్నించిన మనిషి మాత్రం ఓడిపోయినవాడు కాదు.ఎందుకంటే విజయం అంటే ప్రతి కోరిక నెరవేరడం కాదు.పడిపోయిన ప్రతిసారీ మనసును నిలబెట్టుకోవడం కూడా ఒక గొప్ప విజయం.మన జీవితంలో ఎవరు వస్తారు, ఎవరు వెళ్తారు అనేది పూర్తిగా మన చేతుల్లో ఉండకపోవచ్చు. కానీ ఎవరు వెళ్లిపోయినా మనలోని మానవత్వం మాత్రం వెళ్లిపోకూడదు. ఎవరు మోసం చేసినా మన నిజాయితీ మసకబారకూడదు. ఎవరు మన కన్నీళ్లకు కారణమైనా మనం మరొకరి కన్నీళ్లకు కారణం కాకూడదు.చివరికి మనిషి తనతో తానే మిగులుతాడు.అప్పుడు తనను తాను అడిగే ప్రశ్న ఒక్కటే "నేను ఎంత సంపాదించాను?" కాదు..."నేను ఎంత మందికి మనిషిగా నిలిచాను?"అదే జీవితానికి అసలైన కొలమానం.కాలం ఎవరు నిజమో, ఎవరు అబద్ధమో చెబుతుంది. మనుషులు ఎవరు మనవారో, ఎవరు కాదో తెలియజేస్తారు. పరిస్థితులు ఎవరి స్వభావం ఏమిటో బయటపెడతాయి.అందుకే జీవితాన్ని ప్రతి క్షణం అనుమానంతో కాదు... విచక్షణతో జీవించాలి.ప్రతి బంధాన్ని భయంతో కాదు... పరస్పర గౌరవంతో కాపాడాలి.ప్రతి బాధను శాపంగా కాదు... ఒక పాఠంగా స్వీకరించాలి.ఎందుకంటే జీవితం మనకు నచ్చినట్టుగా ఎప్పుడూ సాగదు...కానీ మనం ఎలా నడవాలో మాత్రం మనమే నిర్ణయించుకోవచ్చు.గుండె బరువెక్కినప్పుడు కాసేపు ఆగాలి...కన్నీళ్లు వస్తే రానివ్వాలి...మనసు విరిగితే దానికి సమయం ఇవ్వాలి...కానీ మనిషితనం మాత్రం విరగనివ్వకూడదు.అదే నిజమైన జీవితం.అదే మానవత్వం.అదే మనిషి గెలుపు.

# 40 ఏళ్ల సేవకు ఘన వేడుకలు

– వాకర్స్ ఇంటర్నేషనల్ 40వ వార్షికోత్సవాలకు సన్నాహాలు



ప్రజాదివాస్

నాలుగు దశాబ్దాల సేవా ప్రస్థానాన్ని పురస్కరించుకుని వాకర్స్ ఇంటర్నేషనల్ 40వ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. నవంబర్‌లో ప్రధాన కార్యక్రమంతోపాటు పలు సేవా కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు. బాలసముద్రంలోని ఏకశిలా పార్కులో శుక్రవారం వాకర్స్ ఇంటర్నేషనల్ 303 గవర్నర్ డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ప్రతి క్లబ్‌లో వేడుకలు నిర్వహించడంతోపాటు రక్తదానం, మొక్కల నాటడం, వృద్ధాశ్రమాల్లో సేవా కార్యక్రమాలు చేపట్టాలని శ్రీనివాస్ గౌడ్ సూచించారు. పాఠశాలల్లో వ్యాసరచన, వాదోపవాద, క్రీడా పోటీలు నిర్వహించి విద్యార్థులను ప్రోత్సహించాలని తెలిపారు. వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు డాక్టర్ పి. రవి రాజు మార్గదర్శకాలకు అనుగుణంగా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అన్ని క్లబ్‌ల సభ్యులతో రోడ్డు ర్యాలీ చేపట్టి ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీసు, మున్సిపల్, కళారంగ ప్రముఖులను ఆహ్వానించాలని తెలిపారు. సీనియర్ వాకర్స్, సేవా రంగంలో విశేష కృషి చేసిన వారిని సన్మానించనున్నట్లు పేర్కొన్నారు. వివిధ వాకర్స్ క్లబ్‌లు, అసోసియేషన్ల ప్రతినిధులు అందించిన సూచనలపై చర్చించి నవంబర్‌లో ఒకరోజు భారీ స్థాయిలో వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించారు. కార్యక్రమాల ఖర్చులు కమిటీ పర్యవేక్షణలో పారదర్శకంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో జంగా గోపాల్ రెడ్డి, తడక కుమారస్వామి గౌడ్, పచ్చిమట్ల ఎల్ల గౌడ్, చాడా దశరథ రామిరెడ్డి, వంగ రాజిరెడ్డి, పడాల సోమయ్య తదితరులు పాల్గొన్నారు. వరంగల్, హనుమకొండ, కాజీపేట, గీసుకొండ, నర్సంపేట ప్రాంతాలకు చెందిన వాకర్స్ ప్రతినిధులు సహా సుమారు 90 మంది హాజరయ్యారు.

# ఆర్టీసీ బస్సును ప్రారంభించిన సర్పంచ్‌లు జైపాల్ నాయక్ , కవిత-సేనాపతి

ప్రజాదివాస్



ఆందోల్ నియోజకవర్గం ఉమ్మడి పుల్కల్ మండల్ వివిధ పనులు, చదువుల నిమిత్తం పాఠశాల, కళాశాలలకు, ఉద్యోగరీత్యా ఇతర గ్రామాలకు వెళ్లాలంటే ఇబ్బందిగా ఉన్న విషయాన్ని గమనించి, గ్రామపంచాయతీ పాలకవర్గం తరఫున ఆర్టీసీ డీఎం గారి దృష్టికి తీసుకెళ్లి బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారు.వినతిపై స్పందించిన ఆర్టీసీ ఆర్‌ఎం, డీఎంలు బొమ్మరెడ్డిగూడెం, ఇతర తండాల ప్రజల అవసరాల నిమిత్తం బస్సు సౌకర్యాన్ని కల్పించినందుకు గ్రామపంచాయతీ పాలకవర్గం తరఫున ధన్యవాదాలు తెలియజేశారు.చౌటకూర్ మండలం బొమ్మరెడ్డిగూడెం గ్రామానికి, పుల్కల్ మండలంలోని హన్య్మ నాయక్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని సంగ్య నాయక్ తండా, తావుర్య తండా, విట్టల్ నాయక్ తండా, లాల్ సింగ్ నాయక్ తండా, లక్ష్మీసాగర్, ఉమ్లా తండా, కొండారెడ్డిపల్లి గ్రామం, తండా, పోతిరెడ్డిపల్లి గ్రామ ప్రజల అవసరాల నిమిత్తం శుక్రవారం శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా జోగిపేట నుంచి వయా లక్ష్మీసాగర్, బొమ్మరెడ్డిగూడెం మీదుగా సంగారెడ్డికి, అలాగే సంగారెడ్డి నుంచి వయా చౌటకూర్, బొమ్మరెడ్డిగూడెం, లక్ష్మీసాగర్ మీదుగా జోగిపేటకు ఉదయం, సాయంత్రం వేళల్లో వెళ్లే ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు.శుక్రవారం బస్సుకు పూజలు నిర్వహించి, బస్సు ప్రారంభోత్సవాన్ని బొమ్మరెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ జైపాల్ నాయక్, హన్య్మ నాయక్ తండా సర్పంచ్ కవిత సేనాపతిలు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రజనీ గోపాల్, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాములు, విశ్రాంత వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ గోవిందరావు, ఎక్సైజ్ గోపాల్, మాజీ సర్పంచ్ మమతా రఘునాయక్, వార్డు సభ్యులు సుభాష్, నీలాబాయి, రాజు, గణపతి నాయక్, రవీందర్ నాయక్, శంకర్ నాయక్, హన్య నాయక్, మోతిలాల్, దశరథ్, మాజీ సర్పంచ్ శివరాం, రంగారావు, హరిసింగ్, జెల్‌సింగ్, నందులాల్, సర్వన్ నాయక్, కుమ్మరి రాజు, బొమ్మరాజు, శ్రీనివాస్, ప్రవీణ్, శివ, మేగవత్ రాములు, బైరు ప్రవీణ్, జీవవైవిధ్య కమిటీ సభ్యులు సంతోష్, శివ, బాలమణి, ఆనంద్, ప్రవీణ్, కిషన్, కిష్టయ్య, రాజు, అకేష్, విజయ్, ఆంజనేయులు, సతీష్, బాబులాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ ప్రజా పాలన

## 1000 రోజుల విజయోత్సాహ ర్యాలీలో పాల్గొన్నా

– మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇంచార్జ్ డా ఏ.చంద్రశేఖర్

ప్రజాదివాస్

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో 1000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా, జహీరాబాద్ పట్టణంలోని శుభాష్ గంజ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి మొదలుకొని భారత రత్న డా .బి.ఆర్. అంబెడ్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించి అక్కడినుండి కుమార్ హోటల్ మీదుగా కరెంట్ ఆఫీస్ వరకు మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇంచార్జ డా.ఏ.చంద్రశేఖర్ గారి ఆధ్వర్యంలో భారీ ద్విచక్ర వాహన ర్యాలీ ఘనంగా నిర్వహించడం జరిగింది.అనంతరం డా ఏ.చంద్రశేఖర్ ఈ భారీ ర్యాలీలో పాల్గొని కాంగ్రెస్ నాయకులకు,కార్యకర్తలకు, అభిమానులకు మరింత ఉత్సాహాన్ని అందించారు.అనంతరం డా ఏ.చంద్రశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడి 1000 వెయ్యి రోజులు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ఈ భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ వెయ్యి 1000 రోజులలో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఏ.రేవంత్ రెడ్డి గారిలి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రజలకు రైతు రుణమాఫీ, రైతు భరోసా, రైతు భీమా, సన్నబియ్యం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళు, గృహ జ్యోతి 200 యూనిట్ల ఉచిత కరెంట్, మహిళకు ఆర్టీసీ ఉచిత బస్సు సౌకర్యం, ఇందిరా మహిళ శక్తి ద్వారా డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు, పెట్రోల్ పంపు వంటి అనేక సంక్షేమ పథకాలను అమలుచేస్తు వస్తున్నారు,ఇంకా రాబోయే రోజుల్లో కూడా రాష్ట్ర ప్రజలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు..ప్రజా సంక్షేమం, అభివృద్ధి, ప్రజలకు అందుతున్న సుపరిపాలనను ప్రతిబింబించేలా ఈ ర్యాలీ ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి ,మున్సిపల్ చైర్మన్లు మహమ్మద్ యూనుస్ , అశోక్ కుమార్ ,పట్టణ అధ్యక్షులు



నరేష్ గౌడ్ ,మండల అధ్యక్షులు హుగ్గేల్లి రాములు , సువర్ణ-మల్లన్న పాటిల్ ,ఉదయ్ శంకర్ పాటిల్ , పవన్ రాథోడ్ ,పట్టణ అధ్యక్షులు ముజాఫ్ఫార్ హుస్సేన్ ,మాజీ పట్టణ అధ్యక్షులు కండేం.నర్సింలు ,తాజా మాజీ మండల పట్టణ అధ్యక్షులు ,కౌన్సిలర్లు, సర్పంచులు,మాజీ జడ్పీటీసీ, ఎంపీటీసీ,సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# నారాయణ ఒలింపియాడ్ స్కూల్ నందిగామ లో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

ప్రజాదివాస్



నందిగామ నారాయణ ఒలింపియాడ్ స్కూల్ నందిగామ బ్రాంచ్ లో ఈ కిడ్స్ విద్యార్థుల ఆధ్వర్యం లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఎంతో ఉత్సాహంగా భక్త శ్రద్ధలతో నిర్వహించారు ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధాదేవి వేషధారణలో ముస్తాబై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు విద్యార్థులు శ్రీకృష్ణుని జీవిత విశేషాలను తెలియజేసే పాటలు నృత్యాలు మరియు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు చిన్నారుల చక్కటి ప్రదర్శనలు తల్లిదండ్రులు ఉపాధ్యాయులను విశేషంగా ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమం లో క్లస్టర్ ప్రిన్సిపాల్ శివ రామకృష్ణ ప్రిన్సిపల్ కుమార్ స్వామి కో – ఆర్డినేటర్ శ్రీమతి జయ శ్రీ వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి దివ్య పాల్గొని విద్యార్థులను అభినందించారు చిన్నారులకు శ్రీకృష్ణుడి బోధనలు సత్ప్రవర్తన ప్రేమ ధర్మం మరియు మంచితనం వంటి విలువలను వివరించారు ఈ కిడ్స్ విద్యార్థుల లో భారతీయ సంస్కృతి సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించడం తో పాటు వారి సృజనాత్మకత మరియు ఆత్మవిశ్వాసాన్ని వెలికితీసేల ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు చిన్నారుల చిరునవ్వుల్లో శ్రీకృష్ణుడి బాలలీలలు సంస్కృతి సంప్రదాయాలతో ఉజ్వల భవిష్యత్తుకు బాటలు అనే సందేశంతో వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ముగిశాయి

# కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నిరసన.. వాంకిడిలో వంటా వార్పు

ప్రజాదివాస్




వాంకిడి: కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలను నెరవేర్చలేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వాంకిడి మండల కేంద్రంలో వంటా వార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మండల పార్టీ ఇంచార్జ్ పారుపల్లి అజేయ్ కుమార్ గారు మాట్లాడుతూ.. గతంలో కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన రైతుబంధు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. రైతులు, పేదలు, మహిళలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ రోడ్డుపై వంటా వార్పు నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,సర్పంచ్ చూనార్కర్ సతీష్, మాజీ సర్పంచ్ తుకారాం,సింగిల్ విండో ఛైర్మెన్ జాబిరే పెంటూ,బంబరా మాజీ సర్పంచి అయ్యుబ్,ఉయికె రాము, కేసీఆర్ అభిమానులు జాడే తిరుపతి,దుర్గం శంకర్, యువజన అధ్యక్షుడు ఎంగలి.రాకేష్ కుమార్, అషుతోష్, శ్రీనివాస్ కార్యకర్తలు, రైతులు, రైతు కూలీలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# హైదరాబాదులోని హెచ్ఐసీసీలో (ఐఎస్ఓఐ) 32వ వార్షిక జాతీయ సదస్సు ప్రారంభించిన మంత్రి దామోదర్ రాజనరసింహా

ప్రజాదివాస్



ఇండియన్ సొసైటీ ఆఫ్ ఓరల్ ఇంప్లాంటాలజిస్ట్స్ ( ఐ ఎస్ ఓ ఐ) 32వ వార్షిక జాతీయ సదస్సును హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో శుక్రవారం సాయంత్రం ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఓరల్ ఇంప్లాంటాలజీ ప్రస్తుతం ఆధునిక దంత వైద్యంలో కీలక భాగంగా మారిందని, కోల్పోయిన దంతాలను భర్తీ చేయడానికే పరిమితం కాకుండా రోగుల నమలే సామర్థ్యం, సౌందర్యం, ఆత్మవిశ్వాసం, జీవన నాణ్యతను మెరుగుపరచడంలో ఇంప్లాంట్ డెంటిస్ట్రీ ముఖ్యపాత్ర పోషిస్తోందన్నారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌లోనూ దంత వైద్య సేవలను విస్తరిస్తున్నామని మంత్రి వెల్లడించారు. సుమారు 50 మంది డెంటల్ డాక్టర్లను నియమిస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. దేశంలో, రాష్ట్రంలో ఓరల్ క్యాన్సర్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో నివారణ, ముందస్తు గుర్తింపుపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. ఓరల్ హెల్త్‌పై

# గణేష్ ఉత్సవాల సందర్భంగా దోమకొండలో శాంతి కమిటీ సమావేశం

ప్రజాదివాస్

గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా, సురక్షితంగా, సోదరభావంతో జరగాలనే ఉద్దేశంతో దోమకొండ పోలీస్ స్టేషన్‌లో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి దోమకొండ ఎస్ఐ ప్రభాకర్ సార్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి బిక్కనూర్ సీఐ నరేష్ కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఏఎస్ఐ శ్రీనివాస్ సార్తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. దోమకొండ మండలంలోని వివిధ గ్రామాల గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా పోలీస్




అధికారులు మాట్లాడుతూ, గణేష్ ఉత్సవం భక్తితో జరుపుకోవాలి.. నిమజ్జనం ప్రతి ఒక్కరి భద్రతతో జరగాలి అని సూచించారు. ఊరేగింపు, నిమజ్జనం సమయంలో విద్యుత్ ప్రమాదాలు, నీటిలో మునిగిపోవడం, ట్రాఫిక్ సమస్యలు వంటి ఘటనలు జరగకుండా నిర్వాహకులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పండుగ మన ఆనందం కోసం.. ఒక్క చిన్న నిర్లక్ష్యం ఆ ఆనందాన్ని విషాదంగా మార్చకూడదు" అని అధికారులు సూచించారు. పోలీస్ శాఖ, ఉత్సవ కమిటీలు, గ్రామ పెద్దలు, ప్రజలు సమన్వయంతో పనిచేసి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలని కోరారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దల సూచనలు, అభిప్రాయాలను అధికారులు స్వీకరించారు. భక్తి -- భద్రత సోదరభావం" అనే స్ఫూర్తితో గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించి దోమకొండ మండలానికి ఆదర్శంగా నిలిచేలా అందరం కలిసి పనిచేద్దామని సమావేశంలో నిర్ణయించారు.

# నెలలు గడుస్తున్నా విద్యుత్తు కనెక్షన్లు రాక రైతన్నల ఎదురుచూపు

**– బోర్లు వేశారు.. అప్పులు చేశారు.. కరెంట్ కోసం ఎదురుచూపులు!**

**– నీరు ఉన్నా సాగు చేయలేని దుస్థితి.. బీడుగా మారుతున్న పొలాలు**

ప్రజాదివాస్

వేయించిన రైతులకు విద్యుత్ కనెక్షన్లు అందక తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అశ్వారావుపేట మండలం వినాయకపురం సబ్‌స్టేషన్ పరిధిలోని పలు గ్రామాల్లో రైతులు ఈ సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పొలాల్లో బోర్లు సిద్ధంగా ఉన్నా వాటిని వినియోగించేందుకు విద్యుత్ లేకపోవడంతో సాగు పనులు ముందుకు సాగడం లేదు.

**లక్షల రూపాయలు అప్పు చేసి బోర్లు**

వ్యవసాయమే జీవనాధారంగా ఉన్న రైతులు పంటలపై ఆశతో వడ్డీలకు అప్పులు చేసి బోర్లు వేయించారు. బోర్లలో నీరు పడటంతో ఇక పంటలు పండుతాయని ఆశపడ్డారు. అయితే విద్యుత్ కనెక్షన్ అందకపోవడంతో వారి ఆశలు నీరుగారుతున్నాయి. బోర్లు, పైపులు, ఇతర వ్యవసాయ అవసరాల కోసం చేసిన అప్పులకు వడ్డీలు పెరుగుతున్నా.. పంట సాగు మాత్రం ప్రారంభించలేని పరిస్థితి నెలకొంది.

**నీరు ఉన్నా.. పొలానికి పారించలేని పరిస్థితి**

కొన్ని పొలాల్లో బోర్ల ద్వారా నీరు లభిస్తున్నప్పటికీ విద్యుత్ లేక ఆ నీటిని పంటలకు అందించలేకపోతున్నామని రైతులు వాపోతున్నారు. సమయానికి నీరు అందకపోతే పంటలు వేయాల్సిన సీజన్ చేజారిపోతుందని ఆందోళన చెందుతున్నారు. మరోవైపు సాగు కోసం సిద్ధం చేసిన భూములు ఖాళీగా ఉండటంతో పెట్టుబడులు మొత్తం వృథా అవుతాయనే భయం రైతులను వెంటాడుతోంది.

**డీడీలు కట్టి.. దరఖాస్తులు చేసి.. నెలల నిరీక్షణ**

విద్యుత్ కనెక్షన్ల కోసం రైతులు నిబంధనల ప్రకారం డీడీలు చెల్లించి, ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకున్నప్పటికీ నెలలు గడుస్తున్నా సమస్య పరిష్కారం కావడం లేదని చెబుతున్నారు. కనెక్షన్ ఎప్పుడు వస్తుందో స్పష్టత లేకపోవడంతో ప్రతిరోజూ ఆశతో ఎదురుచూడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల చుట్టూ తిరుగుతున్న రైతన్నలు**

కనెక్షన్ల కోసం విద్యుత్ శాఖ కార్యాలయాల చుట్టూ పలుమార్లు తిరిగినా సమస్య పరిష్కారం కావడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఒక్కోసారి ఒక్కో కారణం చెబుతూ కాలయాపన చేస్తున్నారని వాపోతున్నారు. పొలంలో బోరు ఉన్నా విద్యుత్ లేకపోవడంతో రైతు పెట్టిన పెట్టుబడికి ప్రయోజనం లేకుండా పోతోందని ఆవేదన చెందుతున్నారు.

**అప్పులకు వడ్డీలు.. చేతిలో ఆదాయం లేదు**

బోర్లు వేయడానికి చేసిన అప్పులు, సాగు కోసం అవసరమైన పెట్టుబడులు రైతులపై ఆర్థిక



భారాన్ని పెంచుతున్నాయి. పంట సాగు చేస్తే వచ్చే ఆదాయంతో అప్పులు తీర్చుకోవచ్చని భావించిన రైతులకు ప్రస్తుతం సాగు ప్రారంభం కాకపోవడంతో పరిస్థితి మరింత క్లిష్టంగా మారింది. అప్పులు ఇచ్చినవారి ఒత్తిడి ఒకవైపు.. కుటుంబ ఖర్చులు మరోవైపు.. విద్యుత్ కోసం ఎదురుచూపులు ఇంకోవైపు రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి.

**ఇప్పటికైనా కరెంట్ ఇచ్చి ఆదుకోవాలి**

రైతుల పరిస్థితిని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పెండింగ్‌లో ఉన్న విద్యుత్ కనెక్షన్లను వెంటనే మంజూరు చేయాలని బాధిత రైతులు కోరుతున్నారు. సాగు సీజన్ ముగిసేలోపు విద్యుత్ అందకపోతే ఈ ఏడాది పంటలు సాగు చేసుకోలేని పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పులు చేసి బోర్లు వేసిన రైతులను మరింత అప్పుల ఊబిలోకి నెట్టకుండా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని వేడుకుంటున్నారు.

# కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై దమ్మపేటలో సంబురాలు

**– సంక్షేమ పథకాలతో ప్రజలకు మేలు చేశాం: కాంగ్రెస్ నేతలు**

ప్రజాదివాస్

తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసి 1000 రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా దమ్మపేట మండల కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ శ్రేణులు సంబురాలు నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కక్కిరాల రమేష్ ఆధ్వర్యంలో స్థానిక వైఎస్ఆర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి, ఒకరికి ఒకరు కేక్ తినిపించుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. జై కాంగ్రెస్.. జై జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను నాయకులు వివరించారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ. 500కే గ్యాస్ సిలిండర్, అర్హులైన పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతులకు రూ. 2 లక్షల వరకు పంట రుణమాఫీ, రైతు పెట్టుబడి సాయం, నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం, రాజీవ్ ఆరోగ్యశ్రీ సేవల విస్తరణ, నిరంతర రేషన్ కార్డుల జారీ, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ వంటి కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. దుష్ప్రచారాన్ని ఖండించిన కాంగ్రెస్ నేతలు దమ్మపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు మంత్రి సతీమణిపై చేసిన ఆరోపణలు అవాస్తవమని మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కాసాని నాగప్రసాద్ ఖండించారు. పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని మంత్రి సతీమణి కోరారంటూ చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. రాజకీయాలకు దూరంగా ఉన్న మహిళపై సంబంధం లేని ఆరోపణలు చేస్తూ దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటని పేర్కొన్నారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు జై భట్టి.. జై తుమ్మల.. జై పొంగులేటి.. జై జారే అంటూ నినాదాలు చేస్తూ



బాణాసంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో పగడాల రాంబాబు, కే.వి. సత్యనారాయణ, చిన్నశెట్టి యుగంధర్, అత్తులూరి వెంకట రామారావు, చిన్నశెట్టి చిట్టిబాబు, గోపి, వనమాల శ్రీనివాసరావు, పగడాల కృష్ణారావు, దేవయ్య, పానుగంటి లక్ష్మణ్‌గౌడ్, వేముల శ్రీను, గట్ల సర్వేశ్వరరావు, నాగరాజు, పిట్టల శ్రీనివాసరావు, ఎస్.కే. రషీద్, రఫీ, జెట్టి వెంకటేశ్వరరావు, సుధాపల్లి నాగరాజు, అన్నవరపు నాగేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# ఊ కే శిరీష కుటుంబానికి ఐదు లక్షల రూపాయలు చెక్కు మరియు ఇందిరమ్మ ఇంటి స్థల పత్రం అందచేసిన :మంత్రి పొంగులేటి

ప్రజాదివాస్

ములకలపల్లి మండలం చౌటిగూడెం గ్రామంలో హైదరాబాదులో హత్యకు గురైన సోదరి ఊకే శిరీష కుటుంబానికి 5 లక్షల రూపాయల చెక్కు ఇందిరమ్మ ఇల్లు ఇంటి స్థల పత్రం మరియు మంత్రిగారు వ్యక్తిగతంగా లక్ష రూపాయలు సహాయం అందజేసి నిందితుడిని ఎట్టి పరిస్థితిలో వదిలేది లేదని సాయంత్రం ఏడు గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ అవుతారని కుటుంబానికి భరోసా కల్పించిన మంత్రి పొంగులేటి. ఎమ్మెల్యే జారే

